శుభమస్తు.

శ్రీజగద్గురువిశ్వనాథావధూతయేనమః.

అద్వైత సుధానిధి.

నాలవభాగము.

(ఇందు అమనస్కసూత్రములును, రహస్యమణిమంజరియు, నిస్సరసూత్రియులును, విమర్శసూత్రమును, అనుభవసూత్రమును గలవు.)

ఇది

గుంటూరు వాస్తవ్యులగు

శ్రీ తిప్పావఝ్ఝుల - నరశింహశాస్త్రి రాజయోగిగారిచే

రచియింపఁబడి,

రాజమండ్రి వాస్తవ్యుఁడగు

పట్టిసపు - వెంకటేశ్వరునిచే,

చెన్నపురి:

స్టార్ ఆఫ్ ఇండియా ముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడి ప్రకటింపఁబడియె.

మొదటికూర్పు 1000 ప్రతులు.

 1905. [*Price One Rupee.*

శుభమస్తు.

శ్రీజగద్గురువిశ్వనాథావధూతయేనమః.

విజ్ఞాపన.

ఓ సుహృదయులారా!

ఆగ్రహించక నాప్రార్థన సంపూర్ణముగ వినగోరెద.

సీ॥ ఆత్మవృత్తులనెడియంబుధులింకునే యచలాత్మయనుబడబాగ్ని
లేక। వికటాష్టమదశైలనికరముల్ పగులునే ధరణినిశ్చలవజ్ర
ధారలేక। యీషణత్రితయమత్తేభంబులడగునే పరిపూర్ణమనెడు
కేసరియు లేక। మెనుసేననుగాఢమేఘంబువిచ్చునే శేషాత్మయను
వాయుసిద్ధి లేక। పరమపదనిర్గుణానంతనిరుపమాన వస్తువీక్షింప
గల్గునేవర్గరహిత। సలలితానందగురుకృపాంజనము లేక హరిహర
విధాతృలకయిన నరశిచూడ॥

సీ॥ ఘోరసంసారసంతాపార్తి దీరునే గురుదాస్యమనుహిమకరుడు లేక
మదవృత్తియనుపెద్దమత్తేభమణగునే దేశికార్చమృగాధిపుడు
లేక। శత్రుషట్కాభీలసర్పంబులడగునే గురుకృపయనుఫలగేశ్వ
రుడు లేక। మమతభావంబను హిమమెల్లదొలగునే దేశికధ్యానా
ర్కదీప్తిలేక। పరమ పద నిర్గుణానంత నిరుపమాన వస్తువీక్షింప
గల్గునేవర్గరహిత। సలలితానందగురుకృపాంజనము లేక। హరిహర
విధాతృలకునైన నరశిచూడ॥

సీ॥ దుగ్ధదృశ్యరూపపంక్తి శిరుండుగూలునే బయలనుజానకీభర్త లేక।
అభిమానమను గంభీరాంబువులింకునే పరమపతార్కతిగ్మరుచిలేక
సత్యానృతాభీలసర్పంబులడగునే పరమాత్మయనుఘోరబర్హి
లేక। చైతన్యమనెడుజీమూతంబువిరియునే సత్యాత్మయనుప్రభ
జనము లేక। పరమపదనిర్గుణానంతనిరుపమాన వస్తువీక్షింపగల్గునే
వర్గరహిత। సలలితానందగురుకృపాంజనము లేక హరిహరవిధా
తృలకునైన నరశిచూడ॥

అని చెప్పియున్నది. గనుక సద్గురుచరణంబులకై వెదకి వెదకి చతుర్విధ శిశ్రూషలం జేసి వారి కరుణను బొంది క్రమాభ్యాసంబున సాంఖ్య తారకామనస్కాచల భావములను గురు కరుణచే దెలసుకొని జీవన్ముక్తులై యుండుటయే మనుజజన్మకు సాఫల్యము అట్టి సంగతిలో ముప్పాతిక మందిజనులు అవిద్యా విశేషంబున మాయలోబడి యుండిరి. ఎవరేని వారి యదృష్టవశముచేత గురుకరుణకు పాత్రులైనచో వారిని ప్రాకృతులుజూచి "వేదాంతము నేర్చుకొను వానికి మతిబోయి సంసారమును వదలివేసి సన్యసించును" అను ఆడసామితను సార్థకమునకు దెచ్చుటకై ప్రయత్నింతురు తాముతరించుటసున్నయైయుండగానెవరైన గురుపాదమును బట్టినచో ప్రాకృతులెల్లరుజేరి వానికి పూర్వము మతిబోకున్నను యిప్పుడు మతిబోవునట్లు చేతురు. ఎట్లనగా! వీడు పెద్ద వేదాంతి అయినాడండీ? వేదాంతములోజేరి వెధవలలో పొందుచున్నాడండీ? సంసారికి వేదాంతమెందుకు. భార్యాపిల్లలతో సుఖముగావుండి నాలుగు డబ్బులు పోగుజేసుకొనక వీనికి వేదాంతమెందుకో? వీడు ఆఖరునకు సంసారమును వదలివేసి బైరాగియగును. అను మొదలగు సంగతులు వీని చెవులం బడగానే నదివరకు బైరాగికాకున్నను అద్వైతవాసన గలుగుటచే దీనిని వదలలేక, ఆఖరునకు బైరాగియె యగును. అతండెట్లున్నను కొరతలేదుగాని ప్రాకృతులు మాత్రము పాపమును మూటగట్టుకొనుచున్నారు వేదాంతమందు సంసారములో వుండగూడదనియు, సన్యసించమనియు, లేదు. సద్గురుమూర్తి దొరకక భావంబుచెడి బైరాగులుగ గొందరగుచుండిరి. అందు మా కూటంబు సంగతియే కొంత వ్రాసెద. శ్రీజగద్గురు విశ్వనాథావధూత వారికి రెడ్డి వెంకట సుబ్రహ్మణ్యముగారును, తణికెళ్ల లత్సయ్యగారి కుమారుడు శేషయ్య గారును, మంతిన వెంకటరత్నము గారును, నేనును, యింకాయితరులును శిష్యులు గలరు. మాలో మంతిన వెంకటరత్నముగారు తానుతారక దీక్షనుపొంది మరికొంత కాలంబునకే మృతిజెందిరి. ఆయన శిష్యుండును ప్రస్తుతంబున కలినిబాపుచుండిన మహానుభావుండై కలిజనులలో ఖ్యాతిబొందిన వాతండును, అగుయడ్ల రామదాసుగారొక హరికథను అచ్చు వేయించినారు. పూర్వము ఏ మహానుభావుండైనను హరికథను రచించినచో హరిశ్చంద్రోపాఖ్యానమనియో, కుచేలోపాఖ్యానమనియో, యేదో ఒక పేరు

పెట్టి వారలుతరించిన సంగతియంతయు వ్రాశిరి. ఈ రామదాసుగారికైతేనో "అయడ్ల రామదాసుని హరికథ" యనియే పేరుపెట్టి గ్రంధమును రచించి సచ్ఛాత్రింపించిరి తన్ను తామెచ్చుకొనిన నెట్లుండునో నందరకుదెల్ల మేకదా? ఆగ్రంధంబుననే శ్రీ మోక్షానందులవారి శిష్యులు విశ్వనాధా వధూతవారును, వారిశిష్యులు మంతిన వెంకట రత్నము గారును, వెంకటాచార్యులుగారి శిష్యులు తామని వ్రాశిరి. విశ్వనాధావధూతవారిగురువులు శ్రీశంకరానందులవారుగాని మోక్షానందులవారు గారు. గురుపరంపరయే దెలియదనియుండుటలోనే దెలసినదిగదా? మంతిన వెంకట రత్నముగారు తారకులై యుండగా ఆయనకు తెలియని అమనస్క-బోధయు నచలబోధయు యీరామదాసుగారికెట్లుదెలసెనో తెలియదు. ఇట్టిగురువు లందగును బయలుదేగుట చేతనే కలియందు వేదాంతు లెక్కు-వయిరి. తనతరింపులేని తప్పురుషుల పాదంబులంబట్టిన మహానుభావు లెంతతరింతురో పెద్దలకు విశదమేగదా ? ఇట్టుల వేదాంతమంతయు వెదజల్లియుండుటచే వేరులేని మొక్క-మొలచిన దన్నట్లున్నది. గాన వేదాంతమన నెట్టిదో గ్రహించి అశక్తులగు నీనుంగొని వారిపాదంబులంబట్టి తరించు ప్రాకృతులకును, అచలమెట్టిదియో నెరుంగక పొట్టకూటికై శిష్యులజేర్చు గురువులకును, అట్టివారి శిష్యులకును, ఇతర పామర జనులకును, సులభముగ బోధయగునటుల మహాపెద్దలచే వ్రాయబడిన గ్రంధంబులు జేర్చి ముద్రింపించితిని. గాన శ్లో॥ శిలాభావం పరిత్యక్త్వా శివభావంచకారయేత్ । శివభావం పరిత్యక్త్వా ఆత్మభావంచ కారయేత్ । ఆత్మభావం పరిత్యక్త్వా అచలభావంచకారయేత్ । ఏవం విజ్ఞాన సంప్రాప్తేసద్యో ముక్తర్న సంశయః॥ అనువచన ప్రకారము ముక్తిని బొందుటకై ప్రయత్నించి నాయుద్యమమును గొనసాగింప ప్రార్థించెద. ఒకవేళమీరు వీనికి ద్రవ్యాపేక్షచే నిట్లుజేయుచున్నాడని యనుకొనెదరేమో? అదిగాదు. గ్రంధంబులన్నియు వెల్లడియైనచో బహుక్లేశ మూలకంబగు సంసారంబు మరల గలుగకుండ పామరులెల్ల జేసుకొనెదరను ఊహయేగాని ద్రవ్యార్జనకైగాదు. వేదాంతముపదేశమయినచో మరల సంసారంబు గలుగదనుటకు సాక్ష్యమేమందురేమో ? అందుకే శ్లో॥ స్నానంతేనసమస్తతీర్థసలిలే సర్వాపిదత్తావళిః యజ్ఞానాంచ సహస్రమిష్టమఖిలా దేహిశ్చ సంతర్పితాః । సంసారాశ్చ సముద్ధృతాస్స్వపితరః

త్రైలోక్యపూజ్యోప్యయం। యస్యబ్రహ్మ విచారణే క్షణమపి స్థైర్యంమనః ప్రాప్నుయాత్ ॥ కులంపవిత్రంజననీకృతార్థా విశ్వంభరాపుణ్యవతీచయేన। అపారసంవిత్సుఖసాగరేస్మిన్ లీనంపరేబ్రహ్మణి యస్యచేతః॥ అని పెద్దలు చెప్పియున్నారు. గురు వాక్యము, శాస్త్రదృష్టాంతరము, అనుభవము, మూడును సరిపోవలెను గదా. ఈ శ్లోకార్థమటుల సరిపోవుచున్నది. గాన నా యుద్యమమును నెరవేర్ప నెల్లరు ప్రయత్నింతురు గాక. ఈ పుస్తకమునకు ఖరీదు రు. 6-0-0 లు అయితే గురుపుత్రులు కొనలేమనియు సాంఖ్యతారకామనస్కయచలములను విడదీసి భాగములుగ ముద్రింపించుమనియు గోరుటచే నాలుగు బుక్కులుగా విడదీసి వేరు వేరు ధరలనుంచితి.

వేదాంత గ్రంథము లనేకముగా ననుభవముగా వ్రాయబడినవి యున్నవి. మనవిద్యను వృద్ధిచేయ దలచినచో నామొరాలింపుడు. ప్రతి గ్రంథమును బాగుగ శోధించి ప్రకటించుటకై ద్రవ్య సహాయముగావలెను. అందుచే ఈ గ్రంథములన్నియు నెలకు 40 పుటల వంతున ప్రతికారూపముగా ప్రకటింప దలచితిని. గురుపుత్రులందరును నాయుద్యమమును నెరవేర్ప బ్రయత్నించి చందాదారులుగ జేరుదురని దలచెద. గురుపుత్రులకు ఒక రోజున కూటమునకై యగుఖర్చంతయైనను చందా యేర్పరచలేదు. గ్రంథములన్నియు వెల్లడియగును. చందా సంవత్సరమునకు పోస్టేజితో 3-0-0లు మాత్రమే. సాలునకు రమారమి 500 పేజీల గ్రంథములగును.

ఇట్లు,

పట్టిసపు-వెంకటేశ్వరుడు.

శుభమస్తు.

శ్రీజగద్గురు విశ్వారాధ్యావధూతయేనమః.

విషయసూచిక.

శ్రీజగద్గురువిశ్వనాథావధూతపాద గుర్వర్పణమస్తు.

శుభమస్తు.

శ్రీజగద్గురు విశ్వనాథావధూతయేనమః.

అద్వైత సుధానిధి.

నాలవభాగము.

అమనస్కము.

ఓ పుత్రకా ! నీ మనస్సు దృఢపడుటకు కొన్ని సంగతులను ముందుగజెప్పుచున్నాను. సావధానుండవై వినుమని ఈక్రిందవ్రాశిన అంశములను నచలస్వరూపుండగు శేషయార్యుండుశలవిచ్చె. ఓపుత్రా! మూడు అర్థములును స్వానుభవముగా చూచుకుంటుండుము

1. శరీరప్రపంచ అయిక్యలక్షణము.

శరీరము లయమయ్యేటప్పుడు దేహమైన పృథివి, పృథివియందు రక్తశుక్లాదులైన ఉదకము, ఉదకమందు జఠరమైన అగ్ని, అగ్నియందు ప్రాణములయిన వాయువ, వాయువయందు తెలివి అనెడి ఆకాశము, ఆకాశమందు యీ రీతుగా తగియున్నవి. అందుకు యిప్పుడే గురుదయ చేత లయమును తెలసుకొని శరీరములేదని నిశ్చయించుకొని వుండేది.

2. ప్రపంచమునకు.

పృథివి వుదకములో కలసేది గనుక పృథివిలేదు. ఉదకము అగ్నిలో కలసేది గనుక నుదకములేదు. అగ్ని వాయువలో కలసేది గనుక అగ్ని లేదు. వాయువ ఆకాశములో కలసేది గనుక వాయువలేదు. ఆకాశము చిత్తుయందు కలసేది కనుక ఆకాశములేదు. ఈరీతుగా దగియున్న ప్రపంచము యిప్పుడే గురుమూలముగా లయమైనది అని తెలసి పరిపంచము పుట్టలేదని నిశ్చయించితే వక్క పరమాత్మయే యున్నది.

3. జ్ఞాని వ్యవహార లక్షణము.

వచ్చినది విడువకు. రానిది కోరకు. సహజము మానకు. అన్యో వానియందు ఆశవుంచకు. కానిదానియందు కోరికవుంచకు. వెనుకటి దానియందు వేడుకవుంచకు. ముందుదానియందు ముచ్చట వుంచకు. అసత్యము పూనకు. నిష్ఠ మరువకు. నేను చేస్తాను అని అనకు. వినరానిది వినకు. ఈ రీతిని నీమములు కలిగి సంచరించేది.

4. జ్ఞాని సంసారములో వుండెడి లక్షణము.

బురదలో కుమ్మరపురుగువలెను, మజ్జిగలో వెన్నవలె, ఱాతిలో అగ్నివలె, నీటిమీద తామరాకువలె, అద్దములో ముఖమువలె, ఈరీతి అంటి అంటనట్టు సంచరించేది.

5. జ్ఞాని లక్షణము.

కలసివున్న పాలు నీరును వేరువేరుగా విభజించి నీటినివిడచి పాలను గ్రహించిన హంసవలె, మకరందములో కలసివున్న పుష్పమందు ప్రవేశించి పుష్పమును విడచి మకరందమును గ్రహించిన తేనెటీగవలె, పురుగునుపట్టి తన స్వరూపమువలెనే చేసుకొని పురుగు శరీరము విడిపించెడి సత్తాగల తుమ్మెదవలె, అసత్యమయిన మాయనులేకుండా చేసుకొని గురుమూలముగా ఆత్మ తానై వుండుట జ్ఞాని లక్షణము.

6. నిత్యముక్తుని లక్షణము.

పర్వతమువలెనే, ఫేనబుద్బుద తరంగాధికములేని సముద్రమువలెనే, చిత్తరువుయందు ప్రతిమవలెనే, సుషుప్తియందలి శరీరమువలెనే, నిశ్చలాంతఃకరణుడై యుంటాడు.

7. ప్రపంచములేని లక్షణము.

తాను పుట్టనప్పుడు, తాను లయమైనప్పుడు, మరచినప్పుడు, సమాధియందు వున్నప్పుడు, నిద్రయందు, మూర్ఛవచ్చినప్పుడు, ఈ ఆరు సమయములయందు లేని ప్రపంచము వున్నదని ఒక్కసమయములో యేల చెప్పవలెను? చెప్పకూడదు. లేనేలేదు. బ్రహ్మమే వున్నది.

8. బ్రహ్మను మరిస్తే జగత్తుతోచెడి లక్షణము.

తాడుమీాది పాము, ముత్యపు చిప్పలయందు వెండి, చీకటిలో మొద్దుమీాదిదొంగ. ఎండమావులలో నుదకము, స్వప్నములలో ప్రపంచము, తాడు, ముత్యపుచిప్ప, మొద్దు, ఎండమావులు, స్వప్నములయిన అయిదింటిని మరచితే పాము, వెండి, దొంగ. నీరు, ప్రపంచములని తోచినవి. గురుదయచేత తెలసిన యెడల తోచినవి పోయి మొదటివే యున్నవి. అటువలెనే బ్రహ్మమును మరచితే జగత్తు శరీరములు నేను అని తోచినవి. గురుకటాక్షముచేత తెలసుకుంటే యివి అన్నియు యేమీా లేక వక్క బ్రహ్మమేవున్నది. యేమిన్ని లేవు. ఉన్నవని అనరాదు. ఒక్క బ్రహ్మమే వున్నదనుట.

9. బ్రహ్మము ప్రపంచమైన లక్షణము.

నూలు, బంగారము, మన్ను, ఇనుము, చెట్లు ఈ ౫ ను చెడి వస్త్రములు, నగలు, కుండలు, సామాను, అడవి అయివున్నవి. వీటిని విచారించితే నూలు, బంగారము, మన్ను, ఇనుము, చెట్లు ఈ ౫ వున్నవిగాని వీటియందు ఆరోపించబడ్డవిలేవు. వస్త్రములు, నగలు, కుండలు, సామాను, అడవి అని అనరాదు. అటువలెనే బ్రహ్మము ప్రపంచమైయున్నది. బ్రహ్మమని తెలసితే ప్రపంచములేదు. అనరాదు. బ్రహ్మమే వున్నదనుట.

10. పరమాత్మవున్న లక్షణము.

నువ్వులయందు నూనెవున్నట్టువలె, చెఱుకుయందు పానకము వున్నట్టువలె, ఱాతియందు అగ్ని వున్నట్టువలె, సువర్ణమందు వన్నె వున్నట్టువలె, పుష్పములయందు సుగంధము వున్నట్టువలె, తనకుతా సహజముగావున్నది. ఇది సహజబ్రహ్మ లక్షణము.

11. గురుపుత్రుడైన అనుభవజ్ఞానిపొందే మహదాత్మ లక్షణము.

నువ్వులు చెడితే నూనెనిలచును. చెఱకు చెడితే పానకము నిలచును. సువర్ణముకరిగిథే వన్నె తెలసును. ఱాయిచెడితే అగ్ని నిలచును పుష్పములు చెడితే అత్తరు, పన్నీరుమొదలగు సుగంధములునిలచును. ఈరీతుగానే గురుస్వానుభవమున మాయచెడితేవక్క బ్రహ్మమేవుండును.

మాయవున్నదని అనరాదు. చెడి యివిశూన్యములు గనుక గురుశిష్య పరమాత్మలు యేకమైన వస్తువ వున్నదనుట.

12. అధ్యారోపాపవాదలక్షణము.

అనగా బ్రహ్మమందు లేని మాయనువున్నట్టు కల్పించి తిరిగీస్వానుభవమున లేకుండచేసేది. అనగా సముద్రమందు సముద్రమును మరచితే వేరుగావున్నట్టువున్న ఫేనబుద్బుదతరంగాధికములు, నురుగు, బుగ్గలు, కెరల్లు మొదలయినవాటిని వేరుగావున్నట్టు చెప్పితిరిగీ విమర్శాకాలమందు వొక్క సముద్రమువినాగా యేమిీ లేక చేసుకున్నట్టువలె బ్రహ్మమందు నేను శరీరప్రపంచములు మాయ యివి మొదలైన వాటినికల్పించి గురు విమర్శాకాలమందు బ్రహ్మమువినాగా యేమిీ లేదని వీటిని వేరుగా చెప్ప కూడదని లేవని నిశ్చయించేది.

13. జీవేశ్వర లక్షణము.

కొద్దిగొప్పలైన జలపూరితఘటములయందు ప్రతిఫలించియున్న సూర్యబింబములవలెనే, దర్పణ ప్రతిబింబముఖములవలెనే, సూక్ష్మస్థూలములయిన వ్యష్టి సమిష్టిదేహములయందు ఆ బింబము ప్రతిబింబములై అభిమానులై వున్నమట్టుకు జీవేశ్వరులని అనిపించుకొనును.

14. ఆత్మైక్యలక్షణము.

వడగండ్లుదకమైనట్టువలె, ఉప్పు ఉదకములోకలసి యుదకమైనట్టువలె, దీపమును ఎండలోవుంచితే కళ ఎండలో అయిక్యమైనట్టువలె, కర్పూరమును అగ్నిలో వుంచితే తాను లేక వెలుగు వున్నట్టువలె, గురు కటాక్షమున తుర్యమయిన స్థలములో తాను చేరివుంటే తాను లేక బ్రహ్మమేవుండును.

15. భక్తిలక్షణము.

గోవత్సమున్యాయమువలెనే, సతిపతిన్యాయమువలెనే, మర్కట కిశోర న్యాయమువలెనే, అనగా తల్లిని పట్టివుండి లేగవృద్ధి పొందెను. పెనిమిటిని పట్టివుండి ఆ రేతస్సును తన గర్భమందు ఆకారినిగా జేసుకొనెను. కడుపును గట్టిగా కరచిపట్టి తనకు ప్రాణమోసములేకుండ జేసు

కొనెను. అలాగుననే గురువిషయమై భక్తుడున్ను నడచి అనుభవమును పొందును.

16. మాయాలక్షణము.

మంటిచేత చేయబడ్డకుండ భిన్నమైనప్పటికిని యన్నటికి మంటిలో కలియనట్టువలె, నీటిలో పుట్టిన ముత్యము యెప్పటికిని నీటిలో కలియనట్టువలె, పాలలోతీసిన వెన్న యెప్పటికిని పాలలో కలియనట్టువలె, బ్రహ్మమందు పుట్టినమాయ అయిన ప్రపంచము యరుక, జీవులుయెప్పటికిన్ని బ్రహ్మమందు కలియకవున్నవి.

17. మాయానిర్సనలక్షణము.

కుండ నిండా వుప్పునింపి భూమిలోవుంచితే కుండలేక మన్నే నిలచును. ముత్యములను ధాన్యములో పొత్తుచేసి కోడిముందర వుంచితే ముత్యములేక నీరై నిలుచును. వెన్నను తవుటిలో పొత్తుయిచ్చి గోవుముందరవుంచితే వెన్నలేక పాలే నిలచును. అటువలెనే జగత్తుయందు పూర్ణముగావున్న యరుకను ఓంకారముగానున్ను జీవుణ్ణి గురువుచెప్పినటువంటి నిశ్చయముగానున్ను గురు కటాక్షముచేత భావిస్తే మాయ అనెడి మూడును లేక వక్క బ్రహ్మమే నిలచును.

18. విరక్తిలక్షణము.

సహగమనపు స్త్రీవలెను, వాంత్యాశనమూత్ర పురీషముల యందువలెను, ఉరినిమిత్తము వెళ్లెడివానివలెను, విరక్తుడు అభిమాన త్యాగియై ప్రేమనువిడచి అహంకార శూన్యుడై వుంటాడు.

19. ప్రత్యగాత్మపరమాత్మ అయిక్యలక్షణము.

నీటిలో నీరువలె, నెయ్యిలో నెయ్యి, ధాన్యములో ధాన్యము, సువర్ణములో సువర్ణము, స్వజాతిలో స్వజాతి, కలసినట్టువలె అలక్ష్యార్థములైన ప్రత్యగాత్మ పరమాత్మలున్ను ప్రత్యక్ పరం అనేరెండు భేదములున్ను గురునిచేత పోగొట్టుకుంటే అయిక్యమే వున్నదనుట.

20. సంసారియోగివుండే నిష్టలక్షణము.

సాతానితననెత్తిమీద కలశములవలెనే, వేశ్యతన వేషభాషల చేత సంపాదించెడి ధనమండలివలెనే, నీటిలో తాబేలువున్నట్టువలెనే,

సాక్షియై ముక్తిసహితుడై నిర్విషయుడై సదావుంటాడు. ఈ యిరువది లక్ష్యములను చక్కగా అభ్యసించివున్నవాడు స్వానుభవము పొందగలడు.

21. భక్తిత్రయము.

1. బాహ్యభక్తి: శ్రీసద్గురునకు కాయక వాచక మానసపూర్వకముగా నిరహంకార నిరభిమాన నిర్వంచక నిర్లోభ్య నిర్లజ్జగా బాహ్యమందు సకలోపచార సకలపూజాదులను అతి శ్రద్ధతోడ పరునిగావొంచిచేసుట.

2. అనన్యభక్తి: దహరమందు సద్గురువును నిలవుకొని కరుణచే పూర్ణముగా బాహ్యము మరచి షోడశోపచారాది పూజలను మానస పూజగాచేసి పరునిగా ధ్యానిస్తూ ఆగురుసంబంధ లీలాబోధా క్రీడావినోదాదులను తలంచుతూ గురుక్త సకల లక్ష్యముల నుపాశించుచు అంతరమందు సదా సన్నిధిగావుంటూ తృప్తుడై యుండుట.

3. ఏకాంతభక్తి: గురుర్బ్రహ్మాయనే శ్లోకమందు లక్ష్యార్థము తెలసి నగురో రధికమనిగట్టి నియమితుడై నిర్గుణనిష్కళ నిర్వికల్ప పర వస్తుమాత్రేకముగా భావిస్తూ నమ్మియుండుట.

షరా: ఈభక్తిత్రయముచేతను శిద్ధిగలిగినట్టాయె నాపంచవిధ ముక్తికలుగును. పిమ్మట విదేహము తనకు శాస్వత స్సిద్ధమైవున్నది.

22. పూరక రేచక కుంభకవిధి.

అంతరమందు సూర్యమార్గమున అనగా నిశ్శబ్దముగా జేసుట.

22. బిందుత్రయ నిరూపణ.

1. బిందువు: అవిద్యావిద్య అయిన జాగ్రదవస్థయందు మాయిక నక్షత్రప్రవాహములయొక్క కర్మక్రియలను తానుగా తెలసుకుంటూ కరచరణాద్యవయవ విశిష్టదేహోహం అని పలుకుతూ కించిజ్ఞత్వగుణ విశిష్టుడైయుండుట సాకార శబల బిందువు.

2. విద్యా అవిద్య అయిన స్వప్నావస్థయందు మాయిక విషయాది ప్రపంచప్రవాహములయొక్క కర్మక్రియలను తానుగా తెలసు

కుంటూ కరచరణాద్యవయవ విశిష్ట కళామయ దేహోహం అని పలుకుతూ విశేష గుణజ్ఞత్వ విశిష్టుడయియుండుట శబలబిందువు.

3. కేవలా విద్య అయిన సుషుప్తియనే అజ్ఞానావస్థయందు మాయిక శబల జీవధర్మములను తానుగా తెలుసుకొంటూ వాచ్యస్వరూప జీవోహం అని పలుకుతూ తమోజ్ఞత్వగుణ విశిష్టుడయి యుండుట శుద్ధ శబలబిందువు.

పరా: ఇట్టి బిందుత్రయమును గురుదయా జన్యజ్ఞాన చతుష్టయమున సంవిద్భక్తుడయి తెలసిన లక్ష్యనాదు బిందుకళా విలక్షణ అతీతసాక్షి తుర్యలక్షణ లక్షితమయిన శుద్ధ విద్యామాత్రమైన నిర్మలాకాశ చిత్ప్రకాశ మాత్రమైనది శుద్ధబిందువు.

23. విరాడుపాసన.

తాను గురుకటాక్షమున వేదవేదాంత వార్తిక సాంప్రదాయ నిజభావములైన అయిదింటిని అఖండభక్తి విరక్తియుతుడై అద్వయ పురుష చైతన్యము జీవుడు మూలమాయ ఆచైతన్యాధారమైయున్నది. ఆపిమ్మట ఆపురుషుని కాలము శిరస్సు అయి యున్నది చిత్తము ముఖమైయున్నది. తమస్సు నేత్రము మొదలుకొని కంఠమైయున్నది. ఆకాశము అంతఃకరణ పంచకమై కంఠము మొదలుకొని యురము అయి యున్నది. వాయువ పంచప్రాణములయి యురము మొదలుకొని ఉదరమైయున్నది. అగ్ని పంచజ్ఞానేంద్రియములై నాభి అయివున్నది. ఉదకము తన్మాత్రమై ప్రపంచ జననస్థానమై గుహ్యమైయున్నది. పృథివి కర్మేంద్రియములై మూలాధారము మొదలు సర్వశరీరమైయున్నది యీరీతు యీపదార్థములను అఖండమైన శరీరముగా లక్ష్యమునచూచి అఖండధ్యాన పూజాదులను అవిచ్ఛిన్నముగా చేస్తూ ఆనందుడై యుండేది. మరిన్ని పంచవింశతి తత్వముల దేవతలనున్ను ఆపురుషుడైన చైతన్యమునకు యిరువది అయిదు తత్వములుగా నుండజూచి అట్టిశరీరమును పలక్షించేది. మరిన్ని ఆచైతన్యమునకు పంచవింశతి తత్వములకు అఖండకళామయముగా యోచించి అనంతకళా శరీరముగా లక్ష్యము చేయుట.

24. పంచావలోకనము.

1. జ్ఞానభక్తి క్రియా ఉపరతి శాంతి సమన్విత అత్యేకాంతభక్తులు స్వబోధాభి యవి దేహముక్త్యపాయ అభివృద్ధికొరకు సదా సద్గురువును బాహ్యాంతరములయందు భావించుట.

2. స్వదేహ శుభాశుభ జ్ఞానప్రారబ్ధత్రయ సకలకాల జ్ఞానము నిమిత్తమై అజపను అనగా హంసనుజూచుట.

3. తాను గురుదయచేత అవిద్యకు వెలియై విజ్ఞానమాత్రుడై తననిజ నివాసమందు స్థితుడై తాపొందిన నిత్యముక్తిని స్వరనిర్ణయమును మరవకుండ సదా తన్ను తాజూచుట.

4. భూత భౌతిక నిఖిల గుణ రూప క్రియాత్మక మాయను సదాశూన్య పరచుకుంటూ పునః మాయతోచకుండా సదాశూన్యమును చూచుట.

5. నిర్వికల్ప నిష్కళ నిరాలంబ అచలత పరవస్తువను గురుదయచేత దెలసి తాను అట్టిస్థలమందు నివసించి పొందిన విదేహముక్తి నిలకడయ్యేలాగున సదా బ్రహ్మమును జూచుట.

షరా: ఏభక్తుడీ యైదుచూపులను సదా విడువక జూచునో అట్టివాడు అపరోక్షానుభవము కలవాడని నిశ్చయించేది.

25. మహాత్ముల దశవిధ సంచారములు.

1. శుద్ధభక్తి విరక్తులు సహజమయి సకల సాంప్రదాయానుభవ బ్రహ్మనిష్టాగరిష్టుడై సమిష్టివ్యష్టి ఆత్మక ద్వాత్రింశ తత్వములను కబళములుగా భాగించి ఒక్కొక్క తత్వమైన కబళమును జఠరాగ్నియనెడి మహదగ్ని అన జానాగ్నియందు అర్పించి శూన్యభావనచేస్తూ మాయారహితమై నిత్యతృప్తుడయి విదేహబ్రహ్మముగానుండుట సదా భోజనము.

2. శుద్ధక్రియా జ్ఞానోపరతులు సహజమయి జాగ్రత్స్వప్నసుషుప్తులనెడి అవస్థలను జీవముచేత ఆస్థలములయందు జాగ్రదాదులను లేకచేసి మళ్లించి సాంఖ్యతారక అమనస్కములనెడు జ్ఞానబోధ సమా

ద్యవస్థలను ఉపరిస్థలములయందు పొందనేర్పు కలిగి షడ్విధముక్తి సహజ స్వభావుడయి శుద్ధపరబ్రహ్మమందు నిలిచి సులీనమును బొందుటయే నిద్రించుట.

3. జ్ఞానదృక్‌చేత సదా సహజ బ్రహ్మావలోకన కలిగి అంతరమందు అంతర దృక్కుచేత భౌతిక భిన్నరూపములను చూడక శూన్యముచేస్తూ బాహ్యమందు బాహ్యదృక్కుచేత నిఖిలాత్మక రూపములను లయపరచుకుంటూ నిష్కళనిరంజన బ్రహ్మమునుగా రూపశూన్యములను భావిస్తూ అంతరదృక్కుయందు కరుణాత్మక భావనకలిగి చూచుటయే సదా చూచుట.

4. జ్ఞానచతుష్టానుభవ సహజమయి విద్యావిద్యకోశ స్థానజ్ఞుడై వింటూ వెలిలో భిన్నదోషద్రోహాది రూపపలుకులను శూన్యముచేసుకొని బ్రహ్మానుభవ సహజసాధ్యానుకూల బోధా స్వరూపముగా సదా పలుకుటయే పలుకుట.

5. అసంగక్రియ ఆత్మానుభవ సహజమయి పనిముట్లుచేసుట అగుట యిట్టి భేదశూన్యముకలిగి అభిమానాదులుపోయి సదాచాయక చేసుటయే క్రియ.

6. తాను నిర్వికల్ప అఖండ మహదనుభవముకలిగి కాలోచిత సమయోచిత తగుప్రజ్ఞాన్వితుడై సర్వమండలి సహజానుకూల్ల సమరస సంధానియై సంచరించుటయే నడత.

7. అనాది నిర్గుణ బ్రహ్మానందాన్వితుడయి శరీరప్రాపంచ విషయైక సుఖదుఃఖమానావమాన లాభనష్టాదులను యెక్కడకలిగినవి అక్కడనే మరచుతూ అతిసంఖ్య విమర్శప్రజ్ఞకలిగి భావస్వభావములు సదాశూన్యమైయుండుటయే స్వభావము.

8. సతతము సద్గురుబోధోల్లాసోల్లాసియై ప్రాపంచ షణ్మతవిషైక ధర్మములను నిజమిథ్యాజ్ఞాన ధర్మములుగా భావించి బోధించెడి ప్రజ్ఞ గలిగి లోకుల మతహితమయిన బోధకలిగియుండుటయే బోధ.

9. నిష్కళ నిర్వికార నిర్మల బ్రహ్మైక్యము సహజముగా గలిగినమాయిక సర్వానకు కారణమయిన వాసనత్రయ గుణత్రయ

మాయాత్రయరూపమయిన దేహేంద్రియాది షట్కముకు తగు కారణమయిన అహంకారమును దెలసి త్యజించుట వైరాగ్యము.

10. సర్వోపనామాన స్వరూప పరబ్రహ్మము తానై మాయిక శరీరప్రపంచ కార్య కారణరూప అవిద్యవిద్య శుద్ధవిద్య సంబంధమయి గుణవృత్తి చలనములను దెలిసి శూన్యముచేసి సహజ మౌనము కలిగియుండుట శాంతి.

26. సవికల్పక కూటస్థచైతన్యోపాసన.

సద్గురు పుత్రుడు నిత్యముక్తుడు జాగ్రదవస్థను సాంఖ్యజ్ఞానముగా తెలసి చేసుకొని రాజయోగియై శరీర సంసార ప్రపంచ కర్మక్రియలు విధిపూర్వకముగా జరుగుతూవున్నప్పుడు పరిపూర్ణ అఖండ సచ్చిదానంద అద్వయమహత్తత్వమయిన బింబమయిన సంవిచ్చైతన్యమనదగు బ్రహ్మమును విజ్ఞానదృక్ చేత అవలోకించి ధ్యానించుతూ తాను తానుగా వుంటూ ప్రాకృతమరపు మెరుకలను తనలో తోచనివ్వక గుణవికారములను శూన్యపరచుకుంటూ జీవన్ముక్తుడయి సంసారియై సదానిష్ఠుడై యుండుట.

27. మంత్రాదియోగ చతుష్టయము.

1. సప్తకోటి తారకాది మహామంత్ర సంఘము వాచ్యమని దెలసి ఏకాక్షరిద్వ్యక్షరిత్ర్యక్షరులైన లక్ష్యమంత్రోపాసనలను దహరమందు తాచేసుట మంత్రయోగము.

2. డెబ్బది రెండువేల నాడి జనితమయ్యే నిఖల తెలివిరాశిన్ని శక్తికాలాదుల దెలసి లయపరచుట లయయోగము.

3. వాయువును అందినమట్టుకు కుంభకక్రియచేత నిల్వకట్టుకుంటూ ఆకాశవాయువును ఆవాయువుయొక్క చలన బిందు దోషచలనములను, కేవల స్తంభనచేసుట హఠయోగము.

4. తన్ను దెలసి మాయనుదెలసి లయపరచి బ్రహ్మమునుదెలసి తానందు లయమగుటకు దగిన సాధకోపాయము రాజయోగము.

ప్రశ్న: తెలివి మంత్రయోగము. ఆత్మరాజయోగము. మాయలయయోగము.

28. గాయత్రి త్రిపుటినిర్ణయము.

బాహ్యత్రిపుటి, అంతర త్రిపుటి, అంతరాంతరత్రిపుటి, మూడు మూళ్లు తొమ్మిదిపదార్థములు. అనగా కూటస్థచైతన్యమయిన బింబము సత్తు, చిదాకాశముచిత్తు, నిశ్చబ్దాకాశమానందము. ఇవి సచ్చిదానందములు. వ్యష్టి ఆధార సూత్రమయిన హంస. ఇందులో పూరకమనే విశుద్ధి స్థానమందు అకారము. కుంభక అనాహత స్థానమందు ఉకారము. రేచకచిదాకాశమందు మకారము. ఇదివర్ణత్రయము. అకారము దశవిధాత్మకనాదమయియున్నది. ఉకారము వైఖరీచతుష్టయాత్మక బిందువయియున్నది. మకారము పంచరంగులుయనెడి చూపైన కళయైయున్నది. ఇవి నాదబిందుకళల వాచ్యములని తెలసేది.

ప్రశ్న: ఈ తొమ్మిదింటిని గురు కటాక్షముచేత నుండ చూచుకొని ఆరోహణమున నయిక్యపరచుకొని అపరోక్షానుభవము కలిగియుండేది.

29. లింగత్రయభావన.

ఇష్టలింగ, ప్రాణలింగ, భావలింగములు అనగా జీవేశ్వరవిరాట్లనిన్ని విశ్వతైజస ప్రాజ్ఞులనిన్ని విరాట్ హిరణ్యగర్భ అవ్యాకృతులనిన్ని ప్రతిబింబ ప్రతి బింబములనిన్ని సద్గురు కటాక్షముచేత తెలియవలెను.

30. సద్గురు క్రియాసాధకము.

పెద్దల చాతుష్టయ వర్తనలో నాలుగో వాక్యానుభవము చక్కగా కలిగివుండుట బీజమును వేయించుట.

31. జీవచతుష్టయోపాసన.

1. కళామయ నిశ్చల తైజసశరీరినిగా జీవుని తెలసి అంగుష్ఠమాత్రప్రమాణునిగా నెంచి నేత్రమందు నిలపి భావించి ధ్యానించుట.

2. విశుద్ధియందు అంతఃకరణయన అవి అప్రకాశదర్పణమువలె యెంచి భావించి ధ్యానించుట. ఇది శబలాకాశమని చెప్పబడును.

3. శరీరమందు తాను శుద్ధబిందు మాత్రుడయి నిలచి లక్ష్య నాద బిందు కళలను లక్ష్యించి మాయా ప్రతిబింబత్రయ బ్రికాశైక్య చిత్కళయను వెన్నెలను భావించి ధ్యానించుట.

4. సహస్రారమందు పంచలక్ష్యలక్షిత ప్రత్యగాత్మను ఆదిత్య వర్ణుణ్ణిగా భావించిచూచి తాను ప్రణవాగ్రమందు నిలచి ధ్యానించుట.

ఫరా: పిమ్మట తాను అట్టి స్వరూపమందు లయమై తానె తానై యుండుట లక్ష్యసిద్ధి.

32. ఈశ్వర చతుష్టయోపాసన.

1. సూర్యమండలమందు హిరణ్యగర్భ శరీరమును మహాత్తునుగా భావించి ఉపాసించుట.

2. ఆకాశమందు తమోకారగుణత్రయ అయిక్యమహదాకాశమును అఖండముగావించెడి శుద్ధ దర్పణమువలె భావించి ఉపాసించుట.

3. చిత్తుయందు జ్యోతిర్మయ ప్రతిబింబత్రయశుద్ధ బ్రహ్మాఅయిక్య పరిపూర్ణకళను శుద్ధ చంద్రికవలె భావించి ఉపాసించుట.

4. కలాతీతమందు బింబసచ్చిదానంద పురుష లక్ష్యసంవిచ్చైతన్యమును శుద్ధాదిత్యునివలె అనంతముగా భావించి తాను తానై ఉపాసించుట.

33. దృగ్దృశ్య వివేకము.

సంవిత్తు మొదలు విశ్వని పర్యంతము చైతన్యములనున్ను మూల మాయ మొదలుకొని పృథివ్యంతమయిన ప్రకృతులనున్ను యీశ్వర సూత్రాత్మ శరీరము మొదలుకొని జీవస్థూల శరీరములనున్ను అవరోహణదృగ్దృశ్యములుగా ఉండజూచుతూ పలుకుతూ సృష్టిలయములను పొందుట.

34. నాదబిందుకళాత్రయము.

1. పరాపశ్యంతి మధ్యమ వైఖరీల సంబంధమయిన యావత్పలుకులు బిందువు.

2. సర్వభూత సంబంధనిఖిల నాదముల యొక్కవినికి నాదము.

3. సర్వ ప్రకృతి సంబంధ కళలను తెలసిన చూపుకళ-ఇది వాచ్యార్థము.

1. జ్ఞాన స్వరూప మయిన చాతుర్వాయి ఖరీసులీ నమయిన శుద్ధ బిందువే బిందువ.

2. నిఖిల నాదసులీన జ్యోతి ర్మయ శుద్ధ ప్రణవమే నాదము.

3. సర్వకళా సులీనమయిన మహత్కళయగు పరుష కళయే కళ-ఇవి లక్ష్యములు.

పరా: కాలచిత్తులు కళాభూతములు. తమో ఆకాశములు బిందుభూతములు. వాయువాది నాలుగు నాదభూతములు. వెనుక సర్వము నాదబిందు కళాత్మకమని తెలసేది.

35. మహానిష్ఠా త్రయము.

1. దేహేంద్రియ విషయ అంతఃకరణ బుద్ధివృత్తి చలనములు అన్నిన్ని శూన్యమును బొంది ఒక్కటైన పరబ్రహ్మము పరిపూర్ణాఖండ అద్వయమై తానె తానై యుండుట. పర్వత నిర్వస్థరంగా భినిర్మిత ప్రతిని లవలె శుద్ధ బిందుఉపాధు లుండుట అజగర సమాధి.

2. దేహేంద్రియాది సప్తకములో చలన వృత్తిబుద్ధి విషయములు మాత్రము శూన్యమయి నిష్కళనిరంజన అనాదిగా బ్రహ్మమనందగు విదేహ పరవస్తువయందు తానునేనులేని తానేతానై యుండుట పైశాచ ఉన్మత్త బాలులవలె జ్ఞాత అంతఃకరణ దేహములు వుండుట సంచార సమాధి.

3. మాయ సత్తాలయిన దేహాది సప్తకములో బుద్ధివృత్తిచలనములయందు మాయా శూన్యము ప్రకాశిస్తూ తగుశాంతి కలిగి ప్రకృతి పురుషైక్యాను లీనముపొందుతూ అపరోక్ష అత్యంత శూన్య అజనిర్గుణ మహాద్వయ పరబ్రహ్మభావన లక్ష్యనాద బిందుకళా అయిక్యైకృత సద్భావన కలిగి యుండుట. వంధ్యాసుత భ్రమరకీటక కులాలకీటకములవలె

తానైన శుద్ధజ్ఞప్తి చిన్మాత్రయరుక అన అంత్మఃకరణ శరీరముయుండుట రాజయోగ సమాధి.

36. విదేహ ముక్తి.

ఘటాకాశమైన నిర్మలాకాశమందు ఘటసంబంధ నిఖిలతత్వములకు ఆరోహణాన వొకటొక్కటిని చూచి ఆయాకాశమందు అన్నిటిని ఆకాశముగా లయపరచి పిమ్మట మఠాకాశమయిన నిర్మలమహదాకాశమందు జగత్సంబంధమయిన నిఖిల మహాతత్వములను గుణములను బింబములను సత్తాలను ఆరోహణాన ఒక్కటొక్కటినిచూచి నిర్మల మహదాకాశమందు అన్నిటిని మహదాకాశముగా లయపరచి పిమ్మట ఆకాశమునుగా లక్ష్యించి తాను శుద్ధ బిందుమాత్రుడయి గురుకృపాపాత్రుడయి యాద్వైక్య ఆకాశమందు నిష్కళ నిరంజన నిర్వికల్ప అద్వయ కేవల బ్రహ్మమాత్ర పరాకాశము అనగా సర్వశూన్య నిరాలంబముగా గురుశిష్య పురుషచైతన్య అయిక్యమయిన వస్తువుగా భావించి ధ్యానించి చూచి తాలేక తానేతానై నిర్వాసనామాన మాత్ర మాత్రమయి పరబ్రహ్మమయి యుండుట.

37. అజపా నిర్ణయము.

స్థూలవైఖరిని బంధించి అంత్మఃకరణ మాత్రుడయిన తాను ఆజ్ఞాదహర మందు నివసించి సప్తచక్రదళ అక్షర అధిదేవత సంఖ్యభూత శక్తిసత్తాదులను చక్కగా తెలసి హంసను జపించుట.

38. మహావిరక్తి. దిక్ చతుష్టయకట్టు.

1. చూపులో నామరూపాది క్రియాకల్పనను శూన్యపరచిబాహ్య వీక్షణమందు బింబించెడి నామరూపాది దృశ్య ప్రపంచ మందలి అయిన లక్ష్యగుర్తులను గలుగనియ్యక మధ్యకు దెచ్చితారగా నిలచి చలనములు దిగి నిలచుట.

2. భూతభ విష్యద్వర్త మానకాలగ్నుడయ్యే నిమిత్తము శూన్య పూరకమును అంతరమందు జేస్తూ శూన్య రేచకమును వెలియందు జేస్తూ మధ్యమందు నిలషి తెలివితోకూడా కలిపి బంధించుట.

3. అంతర విద్యాకోశమందు శబ్దకల్పనతో సహాలేక జేసి బాహ్యమందు వైఖరిని బంధించి యీఉభయాత్మక నాదకళను మధ్యమందు చెదరనివ్వక నిల్వకట్టి యుండుట.

4. అంతఃకరణాను నివృత్తి నిశ్చల నిర్గుణ నిర్వికారమైనదానిగా జేసి స్థిరపరచి ఊగీసలుగా నడవ నియ్యక మధ్యనిలపి నిర్మలముగా తన్ను భావించుచూయుండుట.

39. అవస్థా త్రయాతీతము.

జాగ్రత్స్వప్న సుషుప్తులయిన మూటిని అజ్ఞాన భూమికలయిన సప్తావస్థలనుగాను, జ్ఞానాజ్ఞాన ద్వయావస్థలగాను, దెలసి జాగ్రతనివాసమందు తాను సాక్షిమాత్రుడయి తన్ను చూచుకొనుట దేహేంద్రియాదులవల్ల విధ్యుక్త కార్యకార్యాదులను అభ్యాస మార్గమునజరుగుతూవున్నట్టుగా దెలసి అభిమాన కర్తృత్వాదులను అంటక నేతినేతీతి దృఢాభ్యాసిఆయి తనయందు నిర్గుణనిష్ప్రపంచ చైతన్యమును నిలకడచేసీ సాయుజ్య డనిపించుకొని అధోమార్గమున స్వప్న సుషుప్తిస్థానములకు పోకలక్ష్య స్థానమయిన ఆజ్ఞాదహారమందునిలచి గురుదయా సిద్ధమయిన బోధలక్ష్య భావనలయిన సర్వ సాధకములనుచేసి తారకావస్థాభూతికలిగి తన్ను మరువక అక్కడనుంచి నిజస్థలమునకెక్కి మహదను భవబ్రహ్మ భావనల వల్లను మాయను విడదీసి తానెతానై అమనస్క సమాద్యవస్థలను బొందినవాడై తుర్యావస్థాను భవము పొందినవాడై ఉండుట అవస్థాత్రయాతీ తుడనుట.

40. షడ్విధముక్తినిరూపణ.

అవిద్యాయుక్త అంతఃకరణమాత్ర అహంకారమయిన తాను గురుదయాజన్య జ్ఞానమాత్రుడయి స్వజాతులయిన ఆధారములయిన ఆకాశాది పంచభూతములున్ను విజాతులైన ఆధేయులైన శబ్దాదిపంచ విషయములున్ను విజాతులైన ఆధారములయిన భూత సంబంధమయిన పంచ జ్ఞానేంద్రియములనున్ను విజాతులయిన ఆధేయాలయిన పంచ గ్రాహక సత్తాలనున్ను యీ సత్తాలయందు ప్రతిబింబించే సమిష్టి మహాభూత మేళనమున 19 అయిన 5 విషయములనున్ను విచారించగా భూత

ములు ఇంద్రియములును సాకారమాటచేత దృశ్యములున్ను అనిత్యములున్ను గ్రాహకములయిన విషయములు గ్రాహకసత్తాలయిన విషయములు గ్రాహక సత్తాలు నిరాకారములు నిత్యములును అంతఃకరణ అయితే ఆకాశమాటచేత తానే నిరాకారమున్ను గనుక సాకారములను నిరాకారముగా నిరాకారమును నిరాకారముగా భావదృక్కుచేతచూచి అమృతమునుగాచేసి నిలిపి చూచుకొనుట సాలోక్య ముక్తి.

2. ఇట్టి సాలోక్యముక్తి స్వరూపుడయిన తాను లక్ష్యస్థలమైన దహరమూలమందు నిలచి తనకు ఊర్ధ్వమందు లక్ష్యస్వరూపములయి నిలచియున్న ప్రణవ చిత్కళశుద్ధ బ్రహ్మములు అయికీభవించిన అమృత కుంభ సమీపస్తుడయి శుద్ధబిందు మాత్రుడయి తచ్ఛ్రవణ తద్ధ్యాన పరాయణుడయి ఉన్నందున సామీప్యముక్తి.

3. ఇట్టి సామీప్యముక్తిస్వరూపుడయిన తాను చిత్కళా మాత్రుడయి జ్యోతిర్మయ ప్రణవమందు నిలచి లోలక్ష్యానచూచి విన్ని అతీతించి ఇట్టి ప్రణవశిఖయందు పంచలక్ష్య లక్షితమై నిలచియున్న ప్రత్యగాత్మ శుద్ధ చైతన్యమును జూచి తాను ప్రత్యగాత్మయై యుండుట సారూప్యముక్తి.

4. ఇట్టి సారూప్యముక్తిస్వరూపుడయిన తాను సమిష్టి వుపాధి విద్యాతోకూడా జగత్తును శూన్యముచేసి దాటి చిదాకాశమందు నిలపి అఖండ చిత్కళా మాత్రుడయి అఖండ ఓంకారమును లక్ష్యించి ఆనందుడై అతీతించి అక్కడ శుద్ధ బ్రహ్మమును జూచి భావించి తాను అట్టి పంచలక్షణ లక్షిత చైతన్య మాత్రుడయి పూర్ణమయి యుండుట సాయుజ్యముక్తి.

5. ఇట్టి సాయుజ్య ముక్తిస్వరూపుడయిన తాను ప్రారబ్ధత్రయ దూప కాలాతీతుడై సంవిత్తుయనే శైవ శాక్తేయ వైష్ణవ గాణాపత్య సౌరవ మహాత్తు కర్మ యీ ఆరింటికి ఆధారమూల వస్తువ అయిన అద్వయమైన అఖండకళామయ బ్రహ్మమును పరిపూర్ణముగా ఉండ జూచి తానే తానై సదాయుండుట సార్ష్టిముక్తి.

6. ఇట్టి నిత్యముక్తి స్వరూపుడయిన తాను సద్గురు కరుణచేత సర్వాతీతమయి నిష్కళనిరంజన నిర్వికల్ప నిర్నామయగు పరబ్రహ్మ మును తానుగాభావించితా లేక తానే తానై యేమీలేక యేమీఅన లేక గురు శిష్య పరమాత్మ అయిక్యమనదగి విదేహబ్రహ్మమైయుండుట విదేహముక్తి. దీనికి నిర్యాణముక్తి యని పేరు.

41. స్థూలసూక్ష్మ శరీర అయిక్యము.

ఆదిమాయ స్వజాతి భావమున విద్యావిద్యలయి అష్టప్రకృతులై యున్నది. ఈప్రకృతులు ఒకటిలో ఒకటి అయిక్యమయి సత్త్వాలయి సాకారములయందు విజాతిచేత సకల శరీరములై గుణమయములై వ్యష్టిత్వమునుపొంది అనేక వ్యష్టిశరీరములయందు జీవుడేయున్నదియున్న దియనుట వ్యష్టిశరీర సంబంధమయిన పంచకోశ సప్తావరణ సత్త్వాలను విచారించగా సమిష్టి మహాప్రకృతులే నిజమైయున్న శరీరములున్ను యేభూతములయందు వచ్చినవి ఆభూతములయందే లయమవుచున్నవి గనుక వ్యష్టిశరీరములున్ను లేవు. శరీరములు భూతములయందు శూన్యమయి అప్పుడు జీవచైతన్యములున్ను మహాచైతన్యమందు లయమగుచున్నందున వ్యష్టిశరీరములున్ను జీవులున్ను లేవు. అప్పుడు స్థూలసూక్ష్మములని లేక విరాట్ శరీరమున్నది. జీవేశ్వరులు లేక ఒకవిరాట్ వున్నవాడనిభావము.

42. జీవేశ్వర వాచ్యలక్ష్యచైతన్య అయిక్యము.

జీవునియొక్క వాచ్యస్వరూపములయిన శరీర అవిద్య ప్రతిబింబములనున్ను యీశ్వరునియొక్క స్వరూపములయిన మహత్ శరీర మాయా ప్రతిబింబములనున్ను సద్గురు క్రియచేత నిజమార్గమున దెలసి జీవసంబంధత్రయమును యీ ఈశ్వరసంబంధత్రియమందును ఒకటిలో ఒకటినిన్ని అధిష్ఠాన చైతన్యముమట్టుకు లయపరచి లేక చూచి జీవాధిష్ఠానమైన ప్రత్యగాత్మలక్ష్య చైతన్యమును యీశ్వరాధిష్ఠానమైన సూత్రాత్మలక్ష్య చైతన్యమును అయిక్యమార్గమున ప్రత్యగాత్మవలనసూత్రాత్మయందు అయిక్యపరచి శబలాభాసశూన్యమైపరిపూర్ణమగు లక్ష్యమనదగు శుద్ధబ్రహ్మము మాత్రమున్నది గనుక అట్టిశుద్ధబ్రహ్మమందు

లక్ష్య వాచ్యాది భిన్నములు పోయి అద్వయమై ఉభయ అయిక్యచై తన్యమనదగియున్నది.

43. గుణత్రయశోధన.

తమస్సత్వ గుణములు ఒక్కటికి మూడేశి చొప్పున తొమ్మిదింటికి ఒకటైన తమోగుణములో తమోగుణమును నిల్పవుంచి రాటిని విచారించగా తమస్సుయందు సత్వమున్ను సత్వమందు సత్వమున్ను విదేహముక్తినిచేసేవి. సత్వమందు రజమున్ను సత్వమందు తమస్సున్ను రజమందు సత్వమున్ను తపోయాత్రత విద్యాదులనుచేసేది అయిసగుణముక్తినిచేసేది. రజస్సుయందు తమస్సున్ను రజస్సుయందు రజస్సున్ను తమస్సుయందు రజస్సున్ను పంచపాతక కుంభీపాతకాది అధమాధమాది వాసములను పొందించేవి.

44. కళాచతుష్టయోపాసన.

కేవలసూర్యకళనుంచి జాగ్రతయు చంద్రకళనుంచి స్వప్నమున్ను అగ్నికళనుంచి సుషుప్తిన్ని జరుగుచున్నవి. ఈమూడుఅవస్థలును అజ్ఞానభూమికలనెడి రెండురీతులైవుండుటకు కారణమేమంటే అగ్నిచంద్రకళలు నేత్రమునకువచ్చి సూర్యకళనుకలసి ఈమూడును సోకినప్పుడు జాగ్రతలో మూడవస్థలు, సూర్యాగ్నికళలు విశుద్ధికివచ్చి చంద్రకళను కలసుకొని యీమూడును తన్ను సోకినప్పుడు స్వప్నములో మూడవస్థలు. చంద్రకళ అనాహతమునకువచ్చి అగ్నికళలో లయమై ఈకళను సోకినప్పుడు గాఢసుషుప్తి. అగ్నిచంద్రకళలు నేత్రమునకు వచ్చి సూర్యకళనుజూచి సూర్యకళ గురుదయచేత దహరమందు నిలచి చిత్కళనుకలసి తన్ను సోకినప్పుడు తుర్యావస్థ యనిపించుకొనును. ఇది వేత్తలు పొందదగినది. ఇట్టి నాలుగుకళలను తాను కళా అమాత్రుడై అవస్థలను యనుభవము లేకుండా కేవల కళలమట్టుకు ఆయాస్థలములయందు ఉపాసించేది.

45. మార్గద్వయ విచారము.

పిపీలికము ఫలానుభవముకొఱకు వృక్షమూలము మొదలుకొని. వృక్షశిఖరపర్యంతము మధ్యశాఖోప శాఖలను వెదకి శోధించి

శిఖనున్న ఫలమునుజూచి ఆఫలమును సందుచేసుకొని అందులో చిక్కి ఆనుఖానుభవమును అనుభవిస్తూ అందులోనేలీనించి ఉండును. ఇది తెలసి సందిద్భక్తుడు సద్గురు కల్పవృక్షమును యిదేరీతున రహస్య అతి రహస్య పరాపర రహస్యములక్కు మూలమయిన మహదానుభవమును పొంది తానౌట పిపీలికామార్గము.

2. పక్షివృక్షశిఖనున్న ఫలము లక్ష్యదృక్‌చేత నిలిపి వృక్ష శోధనలేకుండా యెగసి అఫలమునుపొంది ఫలానుభవమును పొందుతూవున్నది. ఇదేరీతున సంవిద్భక్తుడు సద్గురు కల్పవృక్ష శిఖనున్న మహదనుభవమనెడి ఫలమును దిగువ శాఖోపశాఖలయిన రహస్య చతుష్ట సాంఖ్యాదిత్రయ శోధనలేకుండా కేవల మహావిరక్తిమాత్రుడయి ఆఫలమునుపొంది తానేయుంటాడు. ఇది విహంగమార్గము. ఈ రెండును కలిగియుండుట మహా ఉత్తమోత్తమము.

46. పంచదశస్ఫూర్తులు.

1. సద్గురు కరుణచేత నిష్కళాద్వయ బ్రహ్మము దెలసి తనలో సర్వమును ఆ బ్రహ్మముగా మరపులేక తెలసుకుంటూ ఉండుట యమమనుట. అనగా యింద్రియగ్రామ సంయమ మనుట.

2. అంతఃకరణయందు తత్సంబంధవృత్తులను శూన్యపరచుకొని బ్రహ్మానందానుభవోల్లాసమొందుట నియమము.

3. ప్రకృతి కార్యమయిన ప్రపంచమును ప్రకృతితోకూడా లయభావమున శూన్యపరచి చిదాత్మనుగా సర్వమును ఉండజూచుట త్యాగము.

4. వాఙ్మనస్సులకు గమ్యముగానటువంటిన్ని నిశ్శబ్దమైనటువంటిన్ని వృత్తిచలన శూన్యమయినటువంటిన్ని బ్రహ్మమనదగు మౌనమును పూని సదా యుండుట మౌనము.

5. ఆదిమధ్యాంత కాలములు లేక జనశూన్యమయి సతతము ఏకవిధమయి వ్యాప్తమయియున్న దేశమును పొందియుండుట దేశము.

6. భూతభౌతిక కల్పనకు హేతువయిన అనాదియైన అఖండానందమయిన అవ్యయత్వమును పొందుట కాలము.

అద్వైతసుధానిధి.

7. సర్వభూత మూలమయిన అంతఃకరణలయ మూలమయిన దగు బ్రహ్మమయి యుండుట మూలము.

8. అఖండ సుఖోద్దేశ్యు డయినతా బోధా నిష్టామననములచేత బ్రహ్మచింతనము బొందుతూ ఉండుట ఆసనము.

9. సర్వ శరీర సమత్వమును పొంది బ్రహ్మమందు లీనపరచుచు ఆ పరబ్రహ్మముతో సాకల్యమును చూచుతూ ఉండుట దేహసాకల్యము.

10. ద్రష్ట దర్శన దృశ్యములు లేని స్థలమయిన బ్రహ్మమందు దృష్టిని జ్ఞాన మయముగా జేసి ఆస్థలమందు నిలిపి దిగువ ప్రపంచమును దానినిగా భావిస్తూనాసాగ్రావలోకన శూన్యమయి చూస్తూయుండుట దృక్స్థితి.

11. అంతఃకరణాది సర్వేంద్రియ విషయములయందు మరపు లేని బ్రహ్మభావన కలిగియుండుట ప్రాణసంయమము.

12. ప్రపంచ మాయక విచారములను రేచించి బ్రహ్మోవాహం అనెడి పూరకమును బొందిసద్గురు భక్తియడల నిశ్చలమనెడి కుంభకమును పొందుట పూరక రేచక కుంభకవిధి.

13. విషయములయందు కేవలాత్మను గురుదయచేత చూచుతూ అంతఃకరణచేత అంతఃకరణను అనుభవింప జేసుట ప్రత్యాహారము.

14. ఇట్టివి మాటిమాటికి అనుభవించ తగ్గది అంతఃకరణము గురుదయచేత చిన్మయ కళయై విద్యాప్రకృతి ధర్మము పూనియెక్కడెక్కడ ప్రవహించునో అక్కడక్కడ బ్రహ్మమే అఖండమయినట్టున్ను తాను అందువనే సంచరిస్తున్నట్టున్ను ఉండుట ధారణ.

15. నిర్గుణ నిరాలంబ బ్రహ్మనేనని తానుతద్గతిని బొందుతూపరమానంద భావుడై తద్వృత్తిని తెలుసుకుంటూ వుండుట ధ్యానము.

16. తాను సద్గురు నిజభావమున నిర్వికల్ప వృత్తిబొంది నిష్కళ పరబ్రహ్మమును తానుగాదెలసి ఆపర బ్రహ్మమందు అవృత్తిని మరచి అఖండా నందమును పొందుట సమాధి.

షరా: ఈ యోగములు యెవనికి సదాసహజమైయుండునో అట్టి వాడు విదేహ ముక్తుడని తెలసేది.

47. సాధన చతుష్టయసంపత్తి.

1. నిత్యానిత్యవస్తు వివేకము 2 ఇహాముత్రార్థఫలభోగవిరాగము 3 శమాది షట్క-సంపత్తి 4 ము ముముక్షుత్వము. ఈనాలుగు కలవాడే అధికారి.

48. శుశ్రూషా చతుష్టయము.

1. ఆత్మ శుశ్రూష: బాహ్యమందు బాహ్య భక్తియందలిపలె పూజించుచు సద్గురు మానసేచ్ఛా జనిత పదార్థములను నిర్భయముగా శ్రద్ధతోడ సర్పించుట.

2. అంగ శుశ్రూష: సద్గురునకు అభ్యంగనాది శిష్యమానసేచ్ఛాపూర్వక క్రియసేవ చేయుట.

3. స్థాన శుశ్రూష: సద్గురునకు తనకుగల స్థిర పదార్థములను అనన్య భక్తి పూర్వకముగా నతిప్రేమతోడ సర్పించుట.

4. భావ శుశ్రూష: సద్గురు పరమాత్మలు రెండని చెప్పుటయే గాని యొకటియనిన్ని మాతా పితృభ్రాత్రాదులుయింతకంటె అధికుల్లు గారని భావించుట.

షరా: ఈ చతుష్టయము యెవడు నిర్భయుడై అనన్యుడై చేసునో వాడు గురు నిజభావము పొందును.

49. శిష్యపరి పాకములు.

1. శరరీము శతమానం భవతి అనెడి ప్రమాణమున జీవించగలడు. అంత పర్యంతము సకల సౌఖ్యములను అనుభవిస్తూ అప్పుడు సద్గురు మూలమున నిజజ్ఞానమునుబొంది విదేహముక్తిని బొందగలమని నమ్మియుండు బుద్ధిపొందుట మందపరి పాకము.

2. ఉపాధియొక్క ఆయుఃపరిమితికి నియమము లేదని నిశ్చయించి భార్యామందు సద్గురు భక్తి అంతరమందు అఖండ విరక్తి కలిగి

సద్గురుని వెతకుకొని యిప్పుడే జ్ఞాన విజ్ఞాదులను బొంది సంసారయోగిని యై విదేహాముక్తిని పొందగలమని తీవ్రబుద్ధిని గలిగియుండుట తీవ్రపరిపాకము.

3. అంత ర్బాహ్యాములయందు అఖండ విరక్తిని పూని ఉపాధిఉపయోగసర్వ ధర్మములను త్యజించి సద్గురుని వెదకుకొని శుద్ధ విదేహా ముక్తినిపొంది అతివర్ణా శ్రమయై యుంటయే మానవపురుష జన్మమునకు అతి ముఖ్యమని యెంచి అతితీవ్ర బుద్ధిని పొందియుంట అతితీవ్రతర పరిపాకము.

50. వివేక పురుష చతుష్టయము.

1. పరమాత్మను తెలసికలసే నిమిత్తము అత్యంత ప్రేమ ఆశా మనస్కుడై అనేక సద్గ్రంథములను చూచుతూ మహాస్థలముల యందు దిరుగుతూ పెద్దలను వెదకుచు తపోదాన కర్మదక్షిణ్యాది సద్గుణములను పొందుతూ అత్యాగ్రుడై యుంటాడు.

2. పరమాత్మను నిశ్చయ మార్గమునకని జన్మకర్మ శూన్యుడయ్యే నిమిత్తము సద్గురు బోధను పొందెడి తాత్పర్యముకలవాడై మతసిద్ధాంత కృసా కారాదులను మిగుల చేయుచు గురుభక్తి విర్తకులు కలిగి తారక సాంఖ్య విచార మనస్కుడై జిజ్ఞాసియైయుండుట.

3. సాధన చతుష్టయ సంపత్తియుక్త చిత్తుడై జ్ఞానదాంతిశాంత్యాదులను కలిగి గుణత్రయా తీతుడై సాక్షి విలక్షణ అతీత లక్ష్యస్వరూప సంధానియై గురుదయా పూర్వక మహదనుగ్రహ ప్రాత్రుడై మిక్కిలి కోరిక గలిగి యుండుట అర్థార్థి.

4. నిఖిలతత్వ అయిక్కీకృత సంధానుడై ప్రకృతి లయ భావుడై గురుశిష్య పరమాత్మైక్యనిశ్చ యాభిప్రాయుడై అగాధభావుడై గురు ప్రజ్ఞాన్వితుడై యుండుట జ్ఞాని.

పరా: ఈ నాలుగు ధర్మములు కలిగి చాతుర్విధ పురుషులు యుంటారు. మరిన్ని ఈ నాలుగు ధర్మములు ఒకనియందే కలిగియుండుట ఉత్తమము.

51. జ్ఞాన చతుష్టయ లక్షణము.

1. నిఖిల మాయా విషయైక పదార్థములను రూప నామక్రియాత్మకములనుగా దెలసి జ్ఞానమనుట.

2. వ్యష్టి సకల తత్వములను తాగాదని తెలసి శుద్ధబిందుమాత్రుడయి జ్ఞాన మాత్రుడయి ప్రత్యగాత్మను తెలసుట విజ్ఞానము.

3. సమిష్టి సర్వతత్వములను ప్రకృతి చైతన్యములతో కూడా తా గాదని తెలసి పూర్ణబిందుమాత్రుడయి లక్ష్య శుద్ధ బ్రహ్మములను తెలసుట సుజ్ఞానము.

4. భక్తివిరక్తి క్రియాభోధ నిష్టాదులచేత గురుక్రియాభావ సమన్వితుడై సర్వాతీత సంవిన్మాత్రుడయి సుజ్ఞానమాత్రుడయి అద్వయ నిష్కళ పరబ్రహ్మమును ఉండచూచుకొని తాను అయ్యేద్ది ప్రజ్ఞానము.

52. దోషపంచక నిర్ణయము.

1. ఈదేహమందలి మాయాజన్య సమస్తతత్వాభిలాషలు కామమనుట. సంకల్పమును శూన్యముచేసుట కామమనేడి దోషమును పోగొట్టుకొనుట.

2. నిఖిల తత్వములయందలి గుణాభివృద్ధియగుచు స్వతంత్ర కర్తృత్వ క్రోధారూపములగుస విక్రోధమనుట. అహమని తన్ను దెలసి గుణత్రయాహములను శూన్యముచేసుకొని క్రోధమనెడి దోషమును బోగొట్టుకొనుట.

3. దినము వక్కంటికి 21600 హంసనీమమయి యుండగా అతి భోజనకామచార అతి నిద్రకలహతత్వ శ్రమాదులవల్ల సంఖ్య లేక నడుచుచున్నందున అంతఃకరణకు మిక్కలి చలనము గలుగుచున్నందున శ్వాస అధికమనుట. మితాహారుడై కామాదులను తగ్గించి హంసను కాలనీమ ప్రకారముగా చూచుట శ్వాసదోష నివృత్తియనుట.

4. బోధనిష్టాశేవా గ్రంథావలోక నాదులవల్ల మాయావిషైక సకలభ్రాంతి స్వరూప నిద్రను లేక చేసుకొనుట నిద్రనుబోగొట్టుకొనుట.

5. జన్మమరణ రోగదరిద్ర దుఃఖాదిరూపమగుస భయమును సద్గురు భక్తిత్రయ శిశ్రూషా చతుష్టయ పూర్వకముగా కలిగినయుహ

త్తైన అనుగ్రహమనెడి అభయదానముచేత భయ నివృత్తినిబొందుట భయశూన్య మనుట.

53. జీవసన్యాస లక్షణము.

జీవునకుగల మాతృ పితృ భ్రాతృ పత్ని పుత్ర మిత్ర పరిచారక శత్రువులనున్ను స్థానగృహ విద్యాయైశ్వర్య దరిద్రములనున్ను అహంకార అభిమాన స్వతంత్ర కర్తృత్వ ఆశానూహ కోరికలగు వేషములనున్ను సద్గురుకటాక్షముచేత తెలసి యీ అంతస్సంసార సంబంధ షడూర్మ్ములను నిస్పృహచేత త్యజించి తాను అంటక నిర్లేపుడై ప్రత్యగాత్మత్వముచు బొందుటయే సన్యసించుట.

54. జీవ లక్షణము.

పృథివి ఉదక తేజోవాయు ఆకాశ తమస్సు సంబంధ సత్త్వాలయిన మూలాధారములున్ను అంశలయిన అహంకారాదులున్ను అయిక్య శబలాకాశమయిన అవిద్య అనెడి అంతఃకరణసహస్రారమందు విరాట్ చైతన్య బింబమయిన పురుష సచ్చిదానంద బింబకళ లక్ష్య లక్షితప్రత్యగాత్మయున్ను అనెడి తిదధిష్ఠానము ఆ అవిద్యఅయిన అంతఃకరణయందు ఆ అధిష్ఠాన ప్రత్యగాత్మతాను సమీపస్థుడగుటచేత ఘటికావిశుద్ధ్యైక ఆకాశ మనెడి కారణమందు ప్రతిబింబించి ప్రాజ్ఞచైతన్యమై యీచైతన్యము అనాహతమణి పూరక అయిక్య తేజస్సు యనెడి సూక్ష్మమందు ప్రతిబింబించి తైజసచైతన్యమై యీచైతన్యము స్వాధిష్ఠమూలాధారైక్య పృథివియన స్థూలమందు ప్రతిబింబించి విశ్వచైతన్యమై, గుణప్రకాశైక్యములయిన ప్రతిబింబములున్ను యీమూడునుకూడి జీవుడని చెప్పబడుతాడు. అందుకు విద్యనున్ను శరీరములనున్ను గుణప్రతిబింబములనున్ను అధిష్ఠాన బింబమున్ను జ్ఞానదృక్ చేత విడబరచి లక్ష్యించేది.

55. ఈశ్వర లక్షణము.

పృథివి ఉదక తేజోవాయు మహత్తత్వము లయిక్యమయిన మహదవిద్యయగు తమోలీనమయిన గుణత్రయ భాసాలీనమయిన మహదాకాశమే మాయయనిపించు కొనును. జ్యోతిర్మయ చిదాకాశమందు బింబమయిన సచ్చిదానంద పురుషలక్ష్య శుద్ధబ్రహ్మమన

సూత్రాత్మ తదధిష్ఠానమనుట. ఆ మాయయందు యీచైతన్యము తాను సమీపస్తమగుటచేత తమో ఆకాశ అయిక్య మహదాకాశ మనెడి కారణమగు అవ్యాకృత శరీరమందు బింబించి అవ్యాకృత చైతన్యమై యీ చైతన్యము వాయు తేజో అయిక్యమహత్తైజస్సు యనెడి సూక్ష్మమయిన హిరణ్యాగర్భమందు బింబించి హిరణ్యాగర్భ చైతన్యమై యీ చైతన్యము ఉదక పృధివియైక్య మహత్పృథివియనే స్థూలమగువిరాట్ శరీరమందు బింబించి విరాట్ చైతన్యమై ఈరీతు ప్రతిబింబ చైతన్యమయినది. ఈమూడునుగూడి యీశ్వరుడని చెప్ప బడుతాడు. అందుకు మాయనున్ను శరీరములయిన ప్రతి బింబముల నున్ను అధిష్ఠాన బింబమున్ను వేరువేరుగా ఆయా స్థానములయందు ఉండజూచి లక్ష్యించేది.

56. ప్రకృతిపురుష విచారము.

మూలమాయ ప్రకృతి కాలాదిపృధవ్యంత ప్రకృతినిన్ని ప్రకృతి యవయవములు నాలుగు సాకారములైన వాయువాదులయందు కాబ డ్డనిఖిల శరీరములు ప్రకృత్యవయవకార్యములు, ఈ మూటికి లక్షణమే మంటే అనృత జడదుఃఖాత్మికములని లక్ష్యాన తెలసేది. సంవిచ్చై తన్యము పురుషుడు శుద్ధబ్రహ్మము మొదలు విరాట్ పర్యంతమైన బింబములు పురుషావయవభూత బింబములు నిఖిల శరీర్యాంతర్యాము లయిన జీవచైతన్యములు పురుషావయవకార్య చైతన్య బింబములు. ఈమూటికి లక్షణమేమంటే సచ్చిదానంద లక్షణాత్మికములని లక్ష్యాన తెలసేది.

57. కార్యకారణోపాధ నిర్ణయము.

మూలమాయ మొదలుకొని ఎనిమిది ప్రకృతులును ఈశ్వరో పాధి మొదలుకొని జీవోపాధి పర్యంతము యెనిమిది యుపాధులున్ను సంవిత్తు మొదలుకొని విశ్వుని పర్యంతము అయిన ఏకాదశ బింబము లున్ను యీ త్రివిధములను అవరోహణాన కారణకార్యములని చెప్పుచు ఒకటిలో నొకటిని కల్పించి ఉండజూచుట. ఇది సృష్టిక్రమము.

2. సద్గురుదయచేత ఆమూటియొక్క అవరోహణ క్రమమున్ను లక్షించి అయిక్య భావమనెడి ఆరోహణ మాత్రమున కార్యకారణము లని చెప్పుచు దిగువ దానిని ఎగువ దానిలో నైక్యపరచుచు చివరకు తాను కారణస్వరూపమయి యుండేది.

*58. విదేహముక్తి హేతుపంచకము.

1. కారణ సద్గురుని శుద్ధపరబ్రహ్మముగా సదా భావించుటభక్తి.

2. జ్ఞానము: జీవుడైన తన వాచ్యలక్ష్యస్వరూపములనుదెలసి కేవల లక్ష్యగాత్ముడైన ప్రత్యగాత్మగాతా నుండుట.

3. దయ: తనశరీరము మొదలు సమస్త శరీరములయందు అభిమాన విశ్వాసము కలిగి యుండుట.

4. శుచి: తాను విమర్శాత్మక జ్ఞానియై స్వాంతఃకరణమందు నిర్గుణ నిష్కళంకమును సదాపూసి యుండుట.

5. సత్యము: సాక్షిచైతన్య మాత్రుడయిన తాను సద్గురు కటాక్షసత్తాను సదాసహాయము వుంచుకొని వ్యాపారకాలమందు సవికల్పక సమాధినిన్ని నిర్వ్యాపారి కాలమందు నిర్వికల్ప సమాధినిన్ని సదా విడువక మరువక నీయుభయ నిష్టానయ సక్తుడై యుండుట.

పరా: విదేహ ముక్తిని సదాకోరి యున్న వాడు ఈ ఐయుదింటిని పొంది యుంటాడు.

59. పంచకోశ విలక్షణ స్వరూప నిర్ణయము.

లక్ష్య స్వరూప ప్రత్యగాత్మ చైతన్యము అన్నమయాది పంచకోశములకు విలక్షణమై యున్నది. అయితే జ్ఞాన స్వరూపమయిన జ్ఞాతయనెడి శుద్ధబిందువు ఆఅన్నమయాదుల లక్షణగుణ వ్యాపారములను గురుద యమైన సాంఖ్యమున తాకానట్టు తెలసిన తానేవిలక్షణమై యున్నది. చైతన్యమని యోచించితే హిరణ్మయ పదకోశవిలక్షణమై యున్నది గాని అవిద్యాకోశ విలక్షణముకాదు. ఈరీతు అనుభవము సహజమై యున్నప్పుడు షట్కోశ విలక్షణమనియే చెప్పవలెను. లేదా పంచకోశ విలక్షణమని చెప్పుదామంటే అయిదింటికి శుద్ధబిందువ యున్నది.

అవిద్యాసంబంధ పంచకోశములకు శుద్ధబిందువే విలక్షణమనిన్ని విద్య అయిన ఆరవ కోశమునకు చైతన్యము విలక్షణమనిన్ని తెలియతగ్గది. ఇదిగురు దయానుభూతిచేత అనుభవము నిశ్చయము. మరిన్ని పరమాత్మ విషయములో పంచకోశములను గురుదయచేత తెలియ తగ్గది.

60. చతుర్వింశతి తత్త్వాతీత చైతన్య విమర్శ.

లక్ష్య స్వరూప ప్రత్యగాత్మ చైతన్యము చతుర్వింశతి తత్త్వములకు అతీతమై యున్నది. అయితే జ్ఞాన స్వరూపమయిన జ్ఞాతయనెడి శుద్ధ బిందువు ఆచతుర్వింశతితత్త్వలక్షణగుణ వ్యాపారములను గురుదయవైన సాంఖ్యమున తాకానట్లు తెలసినతానే అతీతమైయున్నది. చైతన్యము అనేయోచించితే విద్యాశుద్ధ విద్య తత్త్వములకు అతీతమైయున్నది గాని అవిద్యా తత్త్వాతీతముకాదు. ఈరీతుఅనుభవము సహజమై యున్నప్పుడు సప్త వింశతత్త్వాతీ తమనిన్నే చెప్పవలెను. లేదాచతుర్వింశతి తత్త్వాతీతమని చెప్పుదామంటే24కి శుద్ధబిందువే యున్నది. అవిద్యాసంబంధమైన 24 తత్త్వములకు శుద్ధబిందువు అతీతమనిన్ని విద్యఅయిన విద్యాశుద్ధ విద్య తత్త్వములకు అతీత మయిన చైతన్యమున్నదని చెప్పతగ్గది. ఇదిగురు దయానుభూతిచేత అనుభవము నిశ్చయము. మరిన్ని పరమాత్మ విషయములో చతుర్వింశతితత్త్వములను గురుకృపచేత తెలియతగ్గది.

61. అవస్థా త్రయాతీత చైతన్యనిదర్శనము.

లక్ష్య స్వరూప ప్రత్యగాత్మ చైతన్యము అవస్థా త్రయములకు అతీతతము. అయితేజ్ఞాన స్వరూపమైన జ్ఞాతయనెడి శుద్ధబిందువు అవస్థా త్రయమైన సాంఖ్యమునతా కానట్లు తెలసిన తానే అతీతమై యున్నది. చైతన్యమని యోచించితే తుర్యావస్థాతీతమైయున్నది గాని అవిద్యావస్థాతీతముకాదు. ఈరీతు అనుభవము సహజమైయున్నప్పుడు అవస్థాచతుష్టయమనియే చెప్పవలెను. లేదా అవస్థాత్రయాతీ తమనిచెప్పుదామంటే మూటికి శుద్ధబిందువే యున్నది. అవిద్యయగు మూడవస్థలకుశుద్ధ బిందువే అతీతమనిన్ని విద్యఅయిన తుర్యావస్థకు చైతన్యమే అతీతమనిన్ని తెలియతగ్గది. ఇదిగురుదయానుభూతిచేత అనుభవము నిశ్చయము.

మరియు పరమాత్మ విషయములో అవస్థాత్రయములను గురుకృపచేత తెలియ తగ్గది.

62. గుణత్రయాతీత లక్ష్యచైతన్య నిదర్శనము.

లక్ష్యస్వరూప ప్రత్యగాత్మ చైతన్యము గుణత్రయములకు అతీత లక్ష్యచైతన్యమై యున్నది. అయితే జ్ఞానస్వరూపమయిన జ్ఞాత అనెడి శుద్ధబిందువు గుణత్రయముల లక్షణగుణ వ్యాపారములను గురుదయ నైన సాంఖ్యమున తాకానట్టు తెలిసిన తానే అతీత లక్ష్యమైయున్నది. చైతన్యమని యోచించితే శుద్ధసత్వగుణాతీత లక్ష్యచైతన్యమైయున్నది గాని అవిద్యాగుణ లక్ష్యలక్షణముగాదు. ఈరీతు అనుభవము సహజమై యున్నప్పుడు గుణచతుష్టయాతీత లక్ష్య చైతన్యమనియే చెప్పవలెను. లేదా గుణత్రయాతీత లక్ష్యచైతన్యమని చెప్పుదామంటే మాటికి శుద్ధ బిందువేయున్నది. అవిద్యాత్రయగుణములకు శుద్ధబిందువే అతీతలక్ష్య మనిన్ని విద్య అయిన శుద్ధతత్వములకు చైతన్యమే అతీతలక్షణమనియు తెలియతగ్గది. ఇది గురుదయానుభూతిచేత అనుభవము నిశ్చయము. మరియు పరమాత్మ విషయములో గుణత్రయములను గురు కృపచేత తెలియతగ్గది.

63. ఉపాధిత్రయ సాక్షిచైతన్య నిరూపణ.

లక్ష్యస్వరూప ప్రత్యగాత్మ చైతన్యము ఉపాధిత్రయములకు విల క్షణమైయున్నది. అయితే జ్ఞాన స్వరూపమయిన జ్ఞాతయనెడి శుద్ధ బిందువు ఆ ఉపాధిత్రయ లక్షణ గుణ వ్యాపారములను గురుదయనైన సాంఖ్యమున తాకానట్టు తెలసిన తానే విలక్షణమైయున్నది. చైతన్య మని యోచించితే మహాకారణోపాధి విలక్షణమైయున్నదిగాని అవిద్యా ఉపాధి విలక్షణముకాదు. ఈరీతు అనుభవము సహజమై యున్నప్పుడు ఉపాధి చతుష్టయ విలక్షణమనియే చెప్పవలెను. లేదా ఉపాధిత్రయ విలక్షణమని చెప్పుదామంటే మాటికి శుద్ధబిందువేయున్నది. అవిద్య అయిన ఉపాధిత్రయములకు శుద్ధబిందువు విలక్షణమనియు విద్యఅయిన మహాకారణోపాధికి చైతన్యము విలక్షణమనియు తెలియ తగ్గది. అది

గురుదయాను భూతిచేత అనుభవము నిశ్చయము. మరియు పరమాత్మ విషయములో ఉపాధిత్రయమును గురుకృపచేత తెలియతగ్గది.

64. సర్వజన ఉత్తమోత్తమ చాతుర్గుణ నిర్ణయము.

1. శరీరత్రయ తత్వములు విషయవృత్తులనుపొంది కేవలావిద్యామయమై సత్వగుణ వృత్తియేమియు లేక తన్ను మరచి క్రియ నడత పలుకు భావనలు సదా మిగులుటయే యెప్పుడు మిగులుట.

2. దేహ అవస్థా గుణాదిత్రయములనున్ను చాతుర్వింశతి తత్వ పంచకోశ సప్తావరణాదులనున్ను తెలసి సాక్షియై లక్ష్యప్రత్యగాత్మ తానయి మహా ప్రకృతులను చైతన్యములతో సహా ఒకటిగా ఒకటి లయించుకుంటూ సంవిన్మాత్రుడై బ్రహ్మమందు నిలచి పూర్ణభావన చేయుచు సర్వతత్వ విషయ వృత్తి చలనములను తానెరుగక శూన్య పరచుకుంటూ సదా శాంతినిపొంది యోగినడచుటయే యెప్పుడును పస్థాయించుట.

3. అంతరమందు గురుదయా జన్యబోధ విమర్శ నిష్ట శాంతి దాంతి ఉపరతి ప్రజ్ఞాన్వితుడై సదా తన్ను చూచుచు రజస్తమో వికారములు యేమియు లేక నిత్యముక్తుడై యోచించుచు మిగులుటయే పస్తాయించుచు మిగులుట.

4. దేహేంద్రియ విషయాన్వితుడై కామక్రోధాదులను పొందుతూ వాసనత్రయాన్వితుడై లవుకిక ధర్మానురక్తుడై తన్ను మరచి పుణ్యాభివృద్ధి మనోత్సాహుడై దేహేంద్రియ విషయబుద్ధి అంతఃకరణ వృత్తులచేత మిగులుచు ఆలోచించి పస్తాయించుటయే మిగుల పస్తాయించుట.

65. సర్వప్రకృతి స్వజాతి విజాతీయ సృష్టినిర్ణయము,

నిష్కళయగు పరబ్రహ్మమును స్వయం సిద్ధం. యిందులో కొంచము ప్రదేశమం తానై మాయస్వయం వచ్చినది. సకలాత్మక అయి యున్నది. ఈ యుభయులున్ను ఒకరితో ఒకరికి సంబంధమున్ను స్థితిన్ని గుణమున్ను లేక అనాదులై యుండగా ఆపరబ్రహ్మము ఈ

మాయయందు బింబించి కళామాత్రమయి పురుష సంజ్ఞ కలిగి మాయకు జడత్వ భంగమున్ను సత్తానున్ను గుణమున్ను స్వతంత్రకర్తృత్వములున్ను యిత్యాదులను జేసేదియై మాయయందు నిండియున్నది. ఈ మాయ ప్రభుసన్నిధి సత్తావల్ల సకల సత్తా స్వరూపిణియై విజాతియై కాలస్వరూపిణియై ఆదిప్రకృతియై యున్నది. ఇది ప్రకృతి పురుషద్వయ అయిక్య సత్తాచేత సత్తా స్వరూపిణియై విజాతియై చిత్ప్రకాశినియై యున్నది. ఈ మూటి యొక్క అయిక్య సత్తావల్లను నిఖిల సత్తా స్వరూపిణియై మహదవిద్యయనెడి తమో రూపిణియై యున్నది. కాలచిత్త మనస్సులు మూడున్ను పురుషచైతన్య సంయోగము చేత గుణమయ సత్తాలు కలిగెడి విజాతీయాన మహద్గుణ ప్రకాశలు కలిగి తమస్సత్వ రజోనామములను పొంది ప్రేరేప కర్తలై ప్రకృతి పురుష సంయోగులై యున్నవి. ఈ తమస్సులై నాలిగింటి యొక్క అయిక్య సత్తావల్ల సర్వసత్తా స్వరూపిణియగు శబ్దగుణక యీశానముఖ అనుగ్రహాకర్తృత్వ సదాశివ తత్వ నామములు కలిగి విజాతియై ఆకాశ మనునదియై వున్నది, ఇది పై అయిదింటి అయిక్య సత్తావల్ల అఖిల సత్తాస్వరూపిణియై శబ్ద స్పర్శ గుణక తత్పురుష ముఖతిరోధానకర్తృత్వ యీశ్వర తత్వనామములు కలిగి విజాతియై వాయువనునది అయి వున్నది. ఇది పై ఆరింటి అయిక్య సత్తావల్ల మహత్సత్తా కలిగి శబ్ద స్పర్శ రూప గుణక అఘోర ముఖ లయ కర్తృత్వ రుద్ర తత్వ నామములు కలిగి విజాతియై తేజస్సు యనునది అయివున్నది. ఇదిపై యేడింటి అయిక్య సత్తావల్ల కేవల సత్తాస్వరూపిణియై శబ్ద స్పర్శ రూప రస గంధ గుణక వామదేవముఖ స్థితి కర్తృత్వవిష్ణు తత్వనామములుకలిగి విజాతి అయి ఉదకనునేది అయియున్నది. ఇదిపై అయిదింటి అయిక్యసత్తావల్ల పూర్ణ సత్తా కలదియై శబ్ద స్పర్శ రూప రస గంధ గుణక సద్యోజాత ముఖ సృష్టి కర్తృత్వ బ్రహ్మ తత్వ నామములు కలిగి విజాతియై పృథివి యనునది అయియున్నది. ఇవి తన యందన్నింటి అయిక్య సత్తావల్ల అధిక సత్తా కలిగి తనయందు తాను విజాతియై చాతుర్విధ పార్థివ శరీరములై యున్నది. ఉదకము తనయందు పై అన్నింటి యొక్క సత్తావల్ల విశేషసత్తా కలిగి తనయందు తాను

విజాతిగాయై అనేక విధ దారుణ శరీరములై యున్నది. తేజస్సు తన యందు ఆపై అన్నింటి అయిక్య సత్తావల్ల సంపూర్ణ సత్తాకలిగి తన యందు విజాతియై ముప్పదిమూడుకోట్ల దేవతాశరీరములై యున్నది. వాయువతనయందు ఆపయి అన్నింటి యొక్క అయిక్య సత్తావల్ల మహాదధిక సత్తాకలిగి తనయందు తాను విజాతియై సప్తకోటి మహా మంత్ర దేవతారూపము లనెడి అనేక వాయు శరీరములై యున్నది. ఈ చాతుర్భూత సృష్టి యావచ్ఛరీరములు యెనుబదికోట్ల యనుబది నాలుగు లక్షల జీవశరీర సంఖ్య కలిగిన గుణత్రయాత్మక మయిన యీశ్వర శరీరమనెడి జగత్తు అయియున్నది. ఇది సర్వప్రకృతి స్వజాతి విజాతియ్య సృష్టినిర్ణయము.

66. చైతన్య బింబప్రతి బింబనిర్ణయము.

మూలమాయయందు తనకుతా బింబించిన నిష్కళంక పర బ్రహ్మ చైతన్య ప్రతిబింబ మనెడి పంచలక్షణ లక్షితమైన విరాట్ అయిన సంవిద్బింబ మనెడి ప్రథమ బింబము కాల చిత్తులయందు బింబించి శుద్ధబ్రహ్మ మనిన్ని ఆచైతన్యము తమస్సు యందు బింబించి శబలబింబమనిన్ని యిదే యీశ్వర చైతన్యమనిన్ని సూత్రాత్మయనియు చెప్పతగ్గది. ఈ చైతన్యము ఆకాశమందు బింబించి అవ్యాకృత బింబ మనిన్ని యీ చైతన్యము వాయు తేజస్సులయందు బింబించి హిరణ్య గర్భబింబమనిన్ని యీ చైతన్యముదక పృథువులయందు బింబించి విరాడ్బింబమనిన్ని యీ చైతన్యము పృథివియందు చాతుర్విధ సృష్టి అనేక శరీరములయందు బింబించి జీవ చతుష్టయ ప్రతిబింబములనిన్ని హిరణ్యగర్భ చైతన్యము ఉదక పృథివిలయందు కాబడ్డ అనేక దేవశరీ రములయందు బింబించి జీవత్రియ ప్రతిబింబములనిన్ని అవ్యాకృత చైతన్యము వాయువయందు కాబడ్డ అనేక కళాయాతనా శరీరముల యందు బింబించి జీవద్వయ ప్రతిబింబములనిన్ని యీ రీతున ఆచైత న్యము ప్రకృత్యావరణ సత్తాలనుబట్టి బింబ ప్రతిబింబ ప్రతిబింబ బింబ ములై సర్వాంతర్యామియై తాన తానై యున్నది.

67. సచ్చిదానంద లక్షణము.

కాలత్రియ అబాధకమయి స్వయంరాట్ అయివున్నది గనుక సత్తు. కాలత్రయములయందు సర్వప్రకాశ హేతువయి స్వయంప్రకాశమయి యున్నది గనుక చిత్తు. కాలత్రియములయందు సర్వానందకరమయి స్వయం నిరతిశయానందమయి యున్నది గనుక ఆనందము. ఈ మూటిని లక్ష్య ప్రత్యగాత్మ పరమాత్మములయందు మరిన్ని సంవిచ్చైతన్యము సత్తు. చిత్కాశచిత్తు. ఆకాశము ఆనందము. వ్యష్టియందు సాక్షి చైతన్య శుద్ధబిందు శబలబిందు సచ్చిదానందములని తెలసేది.

68. పెద్దల చాతుష్టయ వర్తన.

1. సద్గురు భక్తిపూర్వకదయాజన్య జ్ఞానముచేత కలిగినమాయిక సమస్త తత్వములను తెలసి మిగిలి అరిక్తుడై కర్తృత్వాది అంతఃకరణ వృత్తిశూన్యమయి ప్రత్యగాత్మ తానయి తన్ను తాను నిలకడచేత భావిస్తూ దేహేంద్రియ కార్యములయెడల శాయనట్టువలెనే యుండుటచాయ డనుట.

2. నిఖిల శరీర భూతాంతర్యామి యయిన యీశ్వరుడు సర్వకర్తృత్వా దిషడ్గుణ సంపన్నుడు అయియుంటచేత శరీర ప్రపంచాదికార్యములు యీశ్వర కర్మ సూత్రముచేత అవుట నిశ్చయము అందుకుసాక్షి రూపప్రత్యగాత్మనైన నేను నాకర్మను ఈశ్వరార్పణముచేసి అభోక్తనై అట్టి యీశ్వర చైతన్యము నేనుగా భావించుతూ సర్వము యీశ్వర ప్రేరేపితముగా నగుచున్నదని దృఢముకలిగి చేయుటయే చేస్తాడనుట.

3. జీవేశ్వర వాచ్యలక్ష్య స్వరూపములను విమర్శాజ్ఞానము చేత తెలసి ఉభయమును అయిక్యముచేసి తదైక్య పదార్థమైన శుద్ధబ్రహ్మమును తానుగా భావించుతూ మాయాశూన్యుడై నిరహంభావుడై ప్రారబ్ధత్రయ కార్యములు శాంతిదాంతులను పూనిజరుగుతూ వున్నప్పుడే యేమీ చాయని వృత్తిని స్థిరముగా నిలుపుకొని యుండుటయే యేమీ చాయ డనుట.

4. తాను అత్యేకాంత భక్తిని పూని గురుకరుణచేతశి మహాప్రకృతులు వాటివిజాతులైన సత్త్వాలుశి వీటివి జాతులైన అంశలు శి యీపైనిము

డిన్ని వీటికి ఉత్పత్తి అభివృద్ధి స్థానమ్ములైన నిజభూతములైన వస్తువులను నిష్కళంక శుద్ధ తెలివిచేత ఆశలయొక్క గుణవృత్తి వికారములనుశూన్యము చేసి యీవస్తువులను ఒకటిలో నొకటినిన్ని తుర్యాతీతబోధచే ఉండచూపి లయపరచి యీయెనిమిది వస్తువులు అయిక్యమయిన వొకటిని ఎనిమిది ఆశలు అయిక్యమయిన వొకటిచేత అనుభవము చేయించి అట్టి అనుభవము కలిగి కేవలాంశ మాత్రుడైన తాను శుద్ధ విదేహ నిష్కళమైన బ్రహ్మమును తానుగా భావిస్తూ అట్టి అధిక క్రియనుచేయుటయే యెక్కువ చేయుట.

69. జాగ్రత త్రయము.

దేహేంద్రియ విషయ అంతఃకరణబుద్ధి వృత్తి చలనములు మాయిక సప్త ప్రవాహములు. ప్రాజ్ఞతైజస విశ్వచైత్య అయిక్య చైతన్యము. ఈచైతన్యము ఆయేడింటిని కూడి నేత్రమందు నిలచి సూర్యకళను బట్టి రజోగుణమును పొంది ఇచ్ఛాశక్తిని గ్రహించి అణవమల పట్టుకలిగి బ్రహ్మగ్రంధి సత్తాచేత జాగ్రత ప్రపంచమును చేస్తూవున్నది. ఇదిజాగ్రత. ఆచైతన్యము దేహేంద్రియములనున్ను విశ్వచైతన్యత్వమునున్ను విడిచి నేత్రమును దాటి విషయాది పంచప్రవాహములను స్థలమునకు వచ్చి అంతఃకరణ విషయములనున్ను తైజసత్వమునున్ను చంద్రకళాది పంచకమునున్ను పొంది తిరిగి స్వప్నప్రపంచమును చేసేటప్పుడు జాగ్రతయని పించుకొనును. తర్వాత అక్కడినుండి లేచి నేత్రమునకువచ్చి దేహేంద్రియాదులనున్ను విశ్వచైతన్యత్వమునున్ను సూర్యకళాది పంచకమునున్ను పొంది తిరిగి జాగ్రతకల్పనచేసేటప్పుడు మహాజాగ్రత యనిపించుకొనును. జీవునకు యీ నిత్యకృత్యకర్మను తెలసి మిగిలినప్పుడుగాని విమోచనుడు గాడని తెలసేది.

70. పక్షిద్వయ విమర్శ.

బ్రహ్మవిద్యా సాధకుడైన అత్యేకాంత సద్గురుభక్తుడు బాహ్య ప్రపంచ మందుగలకాలి, హంసలనెడి రెండు పక్షులయొక్క నిఖిల ధర్మములను చూచి తెలనుకొని జ్ఞానాజ్ఞానములయందు సంచరించెడి అంతఃకరణను పొంది ఉన్న ధర్మములను సాక్షిధర్మములవుగా తెలిసి విడిపించి

జ్ఞాన ప్రజ్ఞానాదులయందు సంచరించెడి మహానీయుల అంతఃకరణ బొంది యున్న హంసధర్మములను తెలిసి పూని హంసయై యుండేది.

షరా: ఓపుత్రకా? నీవడిగిన యమనస్క బోధను దెలియుటకై ముందీ డబ్బది సంగతులను బోధచేసుకొని మననము చేసుకొనిన యెడల ముందు జెప్పబోవు సంగతులన్నియు ననాయాసముగాబోధపడును. ఇకను గుంటూరు వాస్తవ్యులును అచల గురువులును అగు తిప్పావఝ్ఝుల నృశింహ శాస్త్రిగారిచే శిష్యవర్గమునకు బోధచేయబడిన రహస్యమణిమంజరి, నిరసన సూత్రములు, విమర్శా సూత్రము, అనుభవ సూత్రమును నీకు బోధపరచి పిమ్మట మహావాక్యములను బోధించెదనని నచల గురుండగు శేషయార్యుండు శలవిచ్చె.

శ్రీమద్గురు విశ్వనాథార్యమూర్తి పాదారవిందార్పణమస్తు.

శ్రీజగద్గురువిశ్వనాథావధూతయేనమః.

అద్వైతసుధానిధి.

రహస్యమణిమంజరి.

నమశ్శివాయ శాన్తాయ శ్రీమన్నారాయణీయచ
నిర్వికల్పాయ గురవే తత్త్వమస్యాత్మనేనమః॥

అని శిష్యుండు తీవ్రపరిపాకియై రాజయోగమందలి తగు లక్షణ లక్షితుండై అఖండ భక్తియుక్తుండై సద్గురుపాద సన్నిధినిం బ్రవేశించి ద్వాదశ ప్రదక్షిణ పూర్వకముగా ప్రణామంబు లాచరించి నిలచి బద్ధ కరతలుండై నేత్రములు గురు పాదుకలయందు గీలించి అంతఃకరణను గురువుయందు నిశ్చయముయినట్టుగా స్థాపనచేసి ధ్యానించి హేస్వామిన్? హే సద్గురుప్రభో? మీవంటి పరమదయాళులగు సద్గురుని మూడు లోకములయందైనను గానలేము. అందుచే మాయందు గల దయచేత ఆన తిచ్చిన రాజయోగానుభవమును తమ సత్తొనంచి సాధ్యసాధన పరామర్శలచేత విమర్శింపగా నందులో నక్కడక్కడ సంశయములు తోచి యున్నవి. వాటిలో నొక్కొక దానిని నేను మనవిచేసుకుంటున్నాను. వాటికి నిరభ్యంతరములైన సమాధానములు దయచేసి రక్షించవలె నని ప్రార్థించిన.

గురువాక్యము.

వినవోయి పుత్రా! నీకు అనుభవమందు గలిగిన ప్రశ్నలనెడు వాక్యములకు మేము నిశ్శంకగా సదుత్తరములనిచ్చి యీ రెంటియొక్క కూటమునకు రహస్యమణిమంజరి యనెడి నామము నొసంగి లోకమందలి నీవంటివారికి తెలసెడి నిమిత్తమై ప్రసరించుటకు ప్రయత్నముకలిగి యున్నాము. గనుక సంశయించక నీకు తోచినంతమట్టుకు అడుగుమా యని ఆజ్ఞయిచ్చెను.

1. ప్ర. తానువుంటే యేమివున్నది?

ఉ. ద్వివిధమ్ములైయున్న మాయయున్ను దీని వ్యాపారము లున్ను నేనుకాను. నాకులేవు. అది అసత్యమని తెలసి తానువున్నప్పుడు బ్రహ్మము వున్నది.

2. ప్ర. తాను లేనప్పుడు యేమి వున్నది?

ఉ. గురుజ్ఞానమునతానని నిర్ణయము లేక మాయలో మాయరై దాని లక్షణములు నేనని అనేకభేదములు వున్నప్పుడు మాయవున్నది.

3. ప్ర. అంతా తానా?

ఉ. మాయా సంబంధ అవస్థాత్రయమునకు ఆధారులైన గుణములనెడి హంకారములు తమ నిజము మరచి నేను నేను అని వ్యవహరిస్తున్నవి గనుక అంతా హంకారముగాని తాకాదు.

4. ప్ర. తానే అంతానా?

ఉ. జడమైన మాయ ప్రభుసన్నిధివల్ల గుణవిశేషములుగలది. ఈ గుణములు సర్వకల్పనచేస్తున్నవి గనుక నేనే అంతాను. అనగా త్రిగుణములనుట.

5. ప్ర. తాను యెవరు?

ఉ. భూత సంబంధమయిన పంచకోశములు నొకదానిలోనొకటి యున్నవిధమును, వాటి గుణములను తెలసి తాకాదని, హిరణ్మయకోశమందున్న శుద్ధచిన్మాత్రుడు.

6. ప్ర. తన్ను తెలసేది ఎవరు?

ఉ. సాధనచతుష్టయ సంపత్తికలిగి భక్తి విరక్తియుక్తమైవున్నప్పుడు గురు ప్రజ్ఞానజ్ఞానమును తాను తన్నే తెలసేది.

7. ప్ర. తనకు తానే సాక్షియా?

ఉ. అష్టప్రకృతులయిన మాయకు తాననెడి పురుషుడు తన్ను తెలసినా మరచినా ఆధారుడైనందున తనకుకాదు. మాయకు సాక్షి

8. ప్ర. తాను తాను అంటే ఏమి?

ఉ. అన్ని ఆవరణములను విడచి తనలో యేమీలేనట్టు తెలసి ఆ తెలివి లయమయ్యేడి గోప్యము అనుభవమయినప్పుడు రెండును వొకటియే.

9. ప్ర. తనకు తావుంటే సాక్షి యేమి?

ఉ. ముందుగా తనువులకు తావులయిన నిజప్రణవమందు తలువులువీడి తాను ప్రత్యగాత్మమైయుండి అప్పుడు గురుసహాయమున అభేదమున్ను లయమయితే సాక్షిత్వ పూర్ణత్వములు యేమియులేవు.

10. ప్ర. తాను ప్రకృతి అయితె పురుషుడు లేడా?

ఉ. తన్ను మరిచి ప్రకృతి తానని యేకమైవున్నప్పటికిన్ని తాను అదికాదు. అయితే తానువేరయి వేరులేక పోయినప్పుడుతాను పురుషుడు.

11. ప్ర. పురుషుడయ్యేది యేరీతు?

ఉ. మాయ అయిన నాదబిందుకళలను గురుకన్ను చేత వాక్కటిని తాకాదని గదుముకొని కడయెక్కి కళలోనిష్కళమై అంటకవున్నప్పుడు పురుషుడగును.

12. ప్ర. చలనము యెప్పుడు వుంటది?

ఉ. మూలవిద్య అయిన స్థూలసూక్ష్మ కారణముల నెడి గ్రంథుల యొక్క వుత్పత్తి వృద్ధి లయములను గురు కృపచేత తెలియక తన్ను మరచి వున్నంతమట్టుకు వుంటును.

13. ప్ర. అచలము యెప్పుడు వుంటది?

ఉ. వాచ్యార్థములయిన జీవేశ్వరులను విమర్శించి తాకాదని లక్ష్యార్థములయిన ప్రత్యగాత్మ పరమాత్మలు తానని యోచించగా యీ భేదములు పోయి భావార్థమయిన బ్రహ్మము ఏకముగనుండును.

14. ప్ర. చలాచల గుర్తుయెవరికి?

ఉ. అనుభవమున నచలము స్వతస్సిద్ధమైవున్నప్పుడు ఏ విధములైన గుర్తులున్ను లేవు. అయితే నిజము తెలసివున్న సర్వ స్వతంత్ర పూర్ణజ్ఞప్తియైన గుర్తు జ్ఞప్తికి.

15. ప్ర. తన్ను కన్న సత్యంయేది?

ఉ. వ్యవహారమందలి తనకు తావులైవున్న మండలత్రయము నకు వాటి కళలతోకూడా విమర్శించుకొని తా కాదని తొలగి జ్యోతి ర్మయాకారుడై నిలచి ఆతనిని తెలసితే అది తెలియవచ్చును.

16. ప్ర. మరి వొకటివుంటే తనతో పనిలేదా?

ఉ. మూలప్రకృతి అయిన అండత్రయమునకు నాధారమై యున్న మహదహంకారము తన్నుమరచి అది తానుగా వున్నమట్టుకు నేను తోచినది. అప్పుడు తత్వమున్ను జ్ఞానమున్ను లేవు.

17. ప్ర. ఎవరు కర్త?

ఉ. విరాట్ శరీర సంబంధమైన మహద్గుణములనేడి షట్కము కలవు. అది మూడు గుణములు. అవి అన్నియు నేకమై మూలములేక ముఖ్యమైవున్న నేను నేను అనేడి భ్రాంతియే కర్త.

18. ప్ర. సర్వమునకు కారణమేమి?

ఉ. సర్వజగద్రూపమయిన పురుషునితోటి పదియైన మహత్తులు వకటి వకటి కారణమైతే యీ సర్వమునకు సర్వము కారణము.

19. తానెక్కడ వుంటాడు?

ఉ. మొదటివైన బీజత్రయమును స్వజాతియ్య భావమున వక టిని వకటిలో కలుపుకుంటూ యెక్కినడవగా మూడును యేకమై అపో జ్యోతియైయున్న ప్రణవమునందుండును.

20. ప్ర. తానుముందా? అంతాముందా?

ఉ. సర్వకార్య కారణ రూపిణి తేనప్పుడు అందు ప్రతిఫలించిన పురుషుండును లేడు. అందుకు మాయ తనకు తావచ్చుటచే శబలచైత న్యము బింబ ప్రతిబింబభావన సర్వవ్యాపకై వున్నది. అందువల్ల రెండు వొక్కటి. వొక్కసమయము.

21. ప్ర. రెంటిలో ఏదిపోతే ఏదిపోవును?

ఉ. ప్రతి బింబములైన చేతనముల కాధారమయిన మాయ వుపాధులై వున్నవి. ఈవుపాధులు గుణములగుటచేత ఇవి ఒకటిలో ఒకటి లయమైతే దానితోనే రెండోదిన్ని లయమగును.

22. ప్ర. అంతా ఎక్కడ వున్నది?

ఉ. ప్రథమమందు అతిసూక్ష్మ స్వరూపమయిన మాయ తనలో తాబుట్టి క్రమక్రమముగా వృద్ధి అయి దేశకాలవస్తురూప భేదములుగా యేర్పడి తాను అయి నేననే భావమందున్నది.

23. ప్ర. ఆత్మతానా? వేరా!

ఉ. మాయయు మాయా ప్రతిబింబితమున్ను తదధిష్ఠానమున్ను మూడును కూడి జీవుడు కాదగిన ఈశ్వరుడు. ఇట్టి తానుఫరజా వున్న మట్టుకు వేరు. ఇది నిజమార్గమున లేక పోతే ఒక్కటే వున్నది.

24. ప్ర. ఎరుకకు తనకు భేదమూ? అభేదమూ?

ఉ. భూత సంబంధ మయిన ఇంద్రియాధారమైన విషయ గుణ స్వరూపమయిన యరుక దేహ సంబంధములుగాని తానుకాదు. దీనిలో కూడా సర్వమున్ను యోగి మిగిలి నిర్విషయ నిర్గుణమైనవి తాను గనుక భేదము.

25. ప్ర. ఎరుక యెక్కడ వున్నది?

ఉ. ప్రకృతి విజాతులైన తనువులకును నీటియందు ప్రతిబింబిత చైతన్యములైన జీవులకున్ను ఈరెంటికిన్ని అయిన సహజ కర్మభ్రాంతి జన్యములనెడి తాదాత్మ్యాయ సంబంధములయందున్నది.

26. ప్ర. ఎరుక ఏజాతి?

ఉ. స్త్రీ పురుష పొత్తువలన పుట్టిన చాతుర్దేహముల యందలి నాదములైన పరాపశ్యంతి మధ్యమవైఖరీలకు ఆధారమైన అజపాకార ణమై యున్నందున మాలది.

27. ప్ర. ఎరుకను పోగొట్టునది ఏది?

ఉ. సదమలగురు జ్ఞాన ఎరుక చేత కలిగిన నేతి నేతీతి విమర్శవల్ల వెనుకటివి విడచి ముందు తెలియబోతే అప్పుడు తనలో నిలచిన అభయము నుంచియే.

28. ప్ర. ఆత్మైక్యం ఎవరికి?

ఉ. సృష్టియందు అహంకారాదిజ్ఞానాంతమైన సప్తావరణలనున్ను వాటిలో వొకటిలో వొకటిని కలుపుకుంటూ మిగిలి నడవగా శూన్యములు. అప్పుడు తానేతాను అయిక్యము లేకమగును.

29. ప్ర. ఆత్మకన్న మరియేమి వున్నది?

ఉ. అఖిల వర్ణములకు ఆదియైన వేదాది అయిన పరంజ్యోతి అయిన ప్రణవమును సర్వమును విడచి గెలసి అతీతించినప్పుడు ఏమియు ననరాక అచింత్యమై యున్న దే యున్నది.

30. ప్ర. గురువు ఎవరు?

ఉ. ప్రథమమందు మాయలేక నిర్వాసన మైన వస్తువయున్నది. అనంతరమందు స్త్రీపురుషులు అయివున్న సర్వమున్న వున్నది ఈరెంటికి మధ్యను గుణమునకు కారణముగానున్ను నిర్గుణమునకు కార్యముగా నున్ను వున్న కూటస్థ చైతన్యము.

31. ప్ర. శిష్యుడు ఎవరు?

ఉ. అనాద్య విద్యా అనిర్వచనీయ అనెడి మాయవల్ల రాబడ్డ వాసనా వాసిత జన్మకర్మ పరంపరలనుంచి కలిగి కించజ్ఞత్వ గుణయుక్త లింగస్థ చైతన్యము.

32. ప్ర. వీరి కలయిక యెట్లు?

ఉ. అనేక జన్మ పరిపాకము అఖండ పదప్రాప్తికి హేతువయి భక్తి విరక్తి జ్ఞానములను కలగ జేసి గురుముఖమునకు తెచ్చును. ఆగురుని వల్ల షడ్విధ ముక్తులలో అయిదు తెలియబడి ఒకటి నిలచినమోక్షల యేకమగును.

33. ప్ర. అహంకారమన నేమి?

ఉ. వాసనా త్రయముల నాశించి ఈషణ త్రయములను విశేషించుకొని మాయత్రయ మమతలు కలిగి నేను నేననే స్వతంత్రకర్తృత్వ అభిమాన జ్ఞప్తి.

34. ప్ర. ఎరుక ఎక్కడినుంచి వస్తున్నది?

ఉ. నిరాకారిణియైన మొదటిమాయ, శబలచైతన్యము, ఈరెంటి సత్తానుంచి క్రమముగా స్వజాతియ్య విజాతియ్య న్యాయమున అయిన ప్రకృతి విజాతి.

35. ప్ర. ఎరుక ఎక్కడలేక పోతుంది?

ఉ. గురు సంవిద్భక్తిచేత కలిగిన సాంఖ్య భావములో అయిన తారక సాంఖ్యా మనస్కములనెడి విమర్శవల్ల చైతన్య ప్రతిబింబములు శూన్యమైనచోట పోతున్నది.

36. ప్ర. సర్వవృత్పత్తిలయ మెక్కడ?

ఉ. సర్వమునకు కారణమైన స్వతంత్ర కర్తృత్వ అభినివేశము లకు మూలమైయున్న మూలములేని యెరుకిలో కలిగిన యెరుకి మరిపుల యందు.

37. ప్ర. కార్యము ముందా? కారణము ముందా?

ఉ. రెండును అని చెప్పితే ఎప్పటికిని యీ రెంటికిని మూలము లేకవుండును. అందు యీరెంటికిముందు ఒకటి లేనిదివున్నది. తర్వాత ఒకటివచ్చి రెండై తాను ముందు తానే వెనుక అయినది.

38. ప్ర. ఏది అసత్యమయితే ఏది అసత్యము?

ఉ. ద్వయమైన సర్వమునకు హేతువయిన ద్వయుడనైన నీవు నిజము తెలుసుకొని నేను అనెడి దానిని అనుభవసిద్ధిచేత లేనట్టు నిజ మయినప్పుడు అంతా అసత్యము.

39. ప్ర. ఏది సత్యం?

ఉ. గాయత్రి అనెడి త్రిపుటి బాహ్య అంతరాంతములుగానున్నది. అందుకు వచ్చిన విధమునున్ను వొకటిలో నొకటి అయిక్యమయ్యెడి విధమునున్ను గురుదయవలన తెలిసితే తెలసేదియుపోయి సత్యమే వుండును.

40. ఎవరికి యీరెండు?

ఉ. తనయొక్క నిజమును తెలియక గుణత్రయ అహంకార రూపుడై సంగత్రయబద్ధుడై నేను నేననియుండెడి వ్యాయకు.

41. ప్ర. ఆత్మ అంటే అనుభవమున్నదా?

ఉ. రెండు వుంటే అనేకములుండును. అందుకు రెంటిని విడచి తన్నెరింగి గుణముపోయియున్నప్పుడు అనుభవమనేదిన్ని ఉన్నదనేదిన్ని పేరుపోయి తానేతానున్నది.

42. ప్ర. ఆత్మనువుండచూచేది ఎట్లు?

ఉ. వెలిలోచూపుల నడుమదైన దృక్కును యీ రెండు చూపులనుచూచి శూన్యముగానెంచి ఆదృక్కును దృశ్యమును తాపోయి మిగిలిన తన్నుగా తెలసి అది అభానమయ్యేడి విధము నిశ్చయమౌనట్టు.

43. ప్ర. అనుభవమునకు రుచియేమి?

ఉ. తనకు తావులైన తత్వములను తెలసి దానికిమిగిలి తాను వుండి బ్రహ్మము తెలసి అందుకు మిగిలి నిలచినప్పుడు వుండును.

44. ప్ర. ఉచ్చనీచస్వభావములనగానేమి ?

ఉ. అహంకారభ్రమ. ఆశ్రకృతిద్వయ దోషసర్వభావ యీ అయిదింటియొక్క శూన్యమయ్యే స్వభావములను తెలసి స్వభావము లేకయుండుటయు. నిరాకారాది ఆత్మనామములు అనగా ద్వంద్వములు తోచునదియు, బ్రహ్మైవాహం, శివోహం అని తనయందు ఆరోపించుకొని యుండుటయు ఈ రెండును.

45. ప్ర. తాను చలమా ? అచలమా?

ఉ. లేనిది యున్నప్పుడున్ను ఉన్నది లేనప్పుడున్ను సిద్ధించును. అనగా మాయా పరమాత్మ.

46. ప్ర. చలాచలములు రెండువున్నవా? లేక వొకటియున్నదా?

ఉ. మాయఅయి మాయను మింగి మిగిలే మరపును మాయగా నెరిగితే రెండును వొకటియే. అనుభవమే వున్నది.

47. ప్ర. అనుభవముండునా ? పోవునా?

ఉ. అనుభవముచేత ఆకారము నిరాకారమగును. అయితే ఏకమే వున్నది. కావున సాకారము నిజమున నిరాకారమై నిలచియున్నప్పుడుయే యేర్పాటు చేసుటకు వ్యవధిలేదు.

48. ప్ర. చివరకు ఏమి మిగులును?

ఉ. తనయందు వచ్చిన నేననెడి యావరణపోగా తానే తాను మిగిలినది లేదు.

49. ప్ర. మొదట ఏమి వున్నది?

ఉ॥ ఏమీలేదు. ఏమిటి ఎరుగనిది. తానే తాను వున్నది అని అనేదిలేదు.

50. ప్ర. జననమరణములు సత్యమా?

ఉ. మాయ వున్నది వున్నట్టు లేక పోయే మట్టుకు మాయ లక్షణములన్నియు మాయకు మాత్రము సత్యములు. అందుచే అది జ్ఞానాగ్ని చేత శూన్యముకాక వున్న మట్టుకు తప్పవు.

51. ప్ర. భ్రాంతి ఎక్కడ పుట్టె?

ఉ. మొదట అనాదులైన ప్రకృతి పురుషులు ఒకలో ఒకటి ఏకమై నిలచిన ప్రకృతి అనతగిన తావున.

52. ప్ర. భ్రాంతి యేమైపోతుంది?

ఉ. తన పుట్టుక యెరిగి తన్ను తాదెలసి ఆహాముపల్ల అయితే పోతుంది.

53. ప్ర. తెలసితే కలసేది ఎందుకు?

ఉ. తెలివియేలేని స్వరూపము గనుక లేనిది లేనట్టు అయితే కలియని కలయికయే కలదు.

54. ప్ర. గుర్తుజీవునికా? భ్రాంతికా?

ఉ. పురుషుడు భ్రాంతియుక్తమై యున్నందున జీవుడు యితను. శరీరము ద్వారా గుర్తుకలిగియున్నాడు.

55. ప్ర. జీవగుర్తులలో నెవరికి జన్మ?

ఉ. తన్ను తెలసి నిశ్శేష దేహాభిమాని కానిమట్టుకు గుర్తుద్వారా జీవునికే జన్మ.

56. ప్ర. వీరిద్దరు నొకటియేనా?

ఉ. తాను సాక్షినై సాక్షిలో పూర్ణము పూర్ణమయ్యేమట్టుకు రెంటికి సంబంధమున్నది.

57. ప్ర. జీవభ్రాంతులు వుకచోటా? వేరుగానున్నారా?

ఉ. కార్యస్వరూపములైన శరీరములకు లోపల జీవుడు వెలుపల భ్రమ. ఈ రెండు వొకరినొకరు కానుకొని ప్రకృతియందే వున్నారు.

58. ప్ర. ఎవరికి వ్యాపారము?

ఉ. భ్రాంతికి జీవుడు ఆధారము. ఇందువల్ల భ్రాంతి సర్వ వ్యవహారకర్త. జీవుడు భోక్త అనెడి అభిమాని.

59. ప్ర. ఇద్దరిలో చావు ఎవరికి?

ఉ. తత్వములకు తొలగి తలపులో తన్ను తెలసే మట్టుకు ఇద్దరును వొకటే. చావులేదు.

60. ప్ర. అవస్థాత్రయమెట్లు తెలసేది?

ఉ: తాను గురు జాగ్రతలోనుండి తనయందు తనువు లేకుండా చూచుట.

61. ప్ర. సుషుప్తి సగుణమా? నిర్గుణమా?

ఉ. ఎరుక మరవులు రెండును మాయకు సహజములు. రెండు సగుణములు. అందుకు యేమియు కానరాకయున్నా సగుణమే నిజమనుట.

62. ప్ర. సాకార నిరాకారములు సత్యమా? అసత్యమా?

ఉ. మాయ రెండు విధములు అవుట నిజము గనుక తన్ను మెరుగక మాయ తానై యున్నమట్టుకు సత్యము.

63. ప్ర. మాయ అనగా ఒకటా? రెండా?

ఉ. రెండు లేక ముందు మాయ మాయే. రెండు వున్నప్పుడు మాయయే యిూ రెండును.

64. ప్ర. ఈ జగద్దేహములు మాయయా? మాయాకార్యమా?

ఉ. ఈ రెండును ఆ రెండు కలిగి కలసివుండుటవల్ల అయినవి. గనుక మాయకాదు. కార్యము.

65. ప్ర. మాయాకార్యము జగత్తు అయితే జగత్తుపోతే మాయ పోవునా?

ఉ. నిజగురు కారణముచేత ఆత్మ నిలకడయగును. అప్పుడు మాయ నిరసనమై జగత్తు లేకపోవును.

66. ప్ర. ఆత్మ కార్యమనగా మాయయేనా?

ఉ. కారణ కార్యములయిన మాయతనలో తానేవచ్చినట్టు గురుప్రజ్ఞనులేక పోతే రెండులేక వొకటేవున్నది.

67. ప్ర. మాయ యెటువంటిది?

ఉ. రూపనామ క్రియలులేక రూపనామ క్రియలు గలిగియరుక మరవుల వంటిది.

68. ప్ర. మాయపోవునా? వుండునా?

ఉ. మాయ అనేడి ఘరజాచేత చుట్టబడియున్నతాను వొకొ క్క ఆవరణము విడిచేసుని మిగిలినిండితే అప్పుడు యేమియునన రాగ

69. ప్ర. పొయ్యేది అయితే తొందర ఎవరికి?

ఉ. తన్నుమరచి యుంటేయున్న విధముల నైనను మాయపో నేరదు. అందుకు సద్గురు సత్తాచేత తొందర కలగవలెను. అయితే అప్పుడు నిశ్చయము వున్నది. తొందరతో కూడామాయలేక పోవును.

70. ప్ర. మాయవుంటే ఆత్మ ఎట్లా వున్నది?

ఉ. తనువు తలువులలో తాతగిన మట్టుకుతాను, ఆత్మ, రెండును లేవు. మిగిలి నిలచితే తానేతాను. అఖండం వున్నది.

71. ప్ర. గుణములు సగుణములా? నిర్గుణములా?

ఉ. తమతమ భావములచేత విచారిస్తే గుర్తులులేవు. వేరొక భావమున అయితే తమస్వరూపములే నిజము.

72. ప్ర. గుణములకు గుణలక్షణములు ఏరీతు?

ఉ. మాయా కార్యములయిన శరీర త్రయములకు వేరు వేరుగా జరిగే అవస్థ వ్యవహారములు.

73. ప్ర. గుణములు దేహాజగత్తులేరీతు ఆయెను?

ఉ. మాయకు గుణములకు అభేదము. ఒకటిలో ఒకటి వెడివిజాతి అయి దేహ ప్రపంచములు.

74. ప్ర. పుట్టుటకు ముందుఏది?

ఉ. పుట్టకముందు పుట్టుక లేనిదీ నిజంపుట్టినప్పుడు మాయవకటి. తర్వాత మాయయు గుణములు వున్నవి.

75. ప్ర. లయమునకు ముందుఏది?

ఉ. గురుమూలముగా గుణము లెరిగి నేన నెడి గుణముపోయినిర్గుణిరైయితే గుణములు ముందూ వెనకా మాయ సర్వములయమగును.

76. ప్ర. భ్రాంతిముందా? జీవుడుముందా?

ఉ. కూటస్థ చైతన్యము ప్రకృతులయందు భ్రమణమై దేహియై జీవుడై వెనుక భ్రాంతిని గూడియున్నది.

77. ప్ర. భ్రాంతిజీవులకు సంబంధమున్న యరుకయున్నదా? లేదా?

ఉ. ఇద్దరికి తన్ను మరచియున్నంత మట్టుకు సంబంధము సహజము. శరీరమునుంచి యెరుక సర్వమును గుర్తెరుగు చున్నది.

78. ప్ర. భ్రాంతి జీవులు సావయవములా? నిరవయనములా?

ఉ. తమ నిజస్వరూపమును ఎరుగక శరీరములు తామనివున్న మట్టుకు సావయవము లున్నవి.

79. ప్ర. లింగదేహ మేరీతున్నది?

ఉ. స్థూల శరీరమును ప్రేరేపించేదై తనకువునికి పట్టై సప్తదశక లింగమై వున్నది.

80. ప్ర. లింగ దేహమంటే భ్రమేనా? వేరా?

ఉ. ఇది సమిష్టి హిరణ్యా గర్భములలో ప్రతిబింబమైనది. వ్యష్టి స్థూలదేహమందు భ్రాంతియుక్తమై యున్నది గనుక రెండును ఒక్కటే.

81. ప్ర. భ్రమ అయితే భంగం ఎందుకు?

ఉ. భ్రమ అయిన లింగదేహమును భ్రమఅని తెలసివీడితే తాను తాను ఏకమౌను. లేకపోతే ద్వయంతప్పదు.

82. ప్ర. భ్రమ అంటే భ్రమ గుతేనా? లేక వుండునా?

ఉ. స్వరూపికి అయిదేహాభిమానము వున్నమట్టుకు నిరాకారియై ఆకారివలె వున్నట్టు వున్నది తెలసితే తెలియగలదు.

83. ప్ర. భ్రమవుంటే దేనిచేత పోవును?

ఉ. మోక్షభ్రాంతి యనెడి జ్ఞానముచేత తన స్వరూపము తెలియబోతే నిజమేవున్నది. తానుతాను ఏమీలేదు.

84. ప్ర. భ్రమభ్రమ అయితే జ్ఞానం ఎవరికి?

ఉ. స్వరూపమైన తనకు ఆవరణమైన భ్రమనివారణ అయ్యే పర్యంతము భ్రాంతికి జ్ఞానము.

85. ప్ర. అజ్ఞానమంటే ఏమి?

ఉ. తన స్వరూప స్వభావములు మగచి మాయరూప నామ క్రియలు నేనేయను అభిమానము.

86. ప్ర. జ్ఞాన అజ్ఞానములు కల్పితములా? అకల్పితములా?

ఉ. అకల్పితుడైన తానుమాయ పొత్తుచేత రెండై యుండుటవల్ల యెరిగెడి నిమిత్తము మరచెడి నిమిత్తము కల్పితములు.

87. ప్ర. ఈరెంటిని పుట్టించ తీసివేయ ఎవరు?

ఉ. తనకు తావచ్చి మాయనుంచి అయిన తమస్సులనెడి ప్రకృతులవల్ల రాబడినవి.

88. ప్ర. ఎరుకను ఎరిగేది ఏది?

ఉ. ఇరువది నాలుగైన యెరుకలను యిరువదినాలుగింటిగా విడచేసి వొక్కొకటిని నేనుగాదని తెలసి మిగలగాకళా రూపమైన గుణములేనితానసే యెరుక.

89. ప్ర. మరపును మరచేదిఏది?

ఉ. తన్ను మరపుచేసిన అవిద్యయనెడి మాయను గురువిద్య చేత యెరిగి తలుపులను వీడితన్ను తా మరగి నిశ్చలమైతే.

90. ప్ర. ఎరుక ఒకటా? అనేకములా?

ఉ. మాయా మూలమైన ఎరుక ఒకటి, తాను అవిద్య అయినందున తనలో అనేక అభేదములు కలుగుటచేత అనేకముగా తోచును.

91. ప్ర. ప్రకృతి జడమా? అజడమా?

ఉ. తమతమ భావమున ఒక్కొకటిని విచారిస్తే జడములే నిజము అన్నిటికి ఐక్యము చైతన్యముతో కూడా కలిగినప్పుడు స్వతంత్ర సత్తాలు కలిగిన గుణప్రకాశములు వున్నది.

92. ప్ర. ప్రకృతులకు కారణము ప్రకృతా? పురుషుడా?

ఉ. ముందు మూలశక్తి. ఇందులో నిర్వాసన మనదగిన వస్తుప్రతి బింబమే పురుషుడు అనతగి యున్నది. ఈపురుషుడయినది మొదలు ఎని మిది ప్రకృతులు ఒకటిలో వొకటివచ్చినవి. గనుక ప్రకృతి.

93. ప్ర. స్త్రీ పురుషులు సంబధ జనితములుకాదా?

ఉ. మొదటిది అసంబంధము. నేవచ్చి తనలో సంబంధము చేత వకటి కల్పితమై ఎనిమిది అదేప్రకారము అయినవి గనుక సంబంధ జని తములు,

94. ప్ర. నిశ్చయమంటే ఏమి?

ఉ. ఆఖరైన పృథివి మొదలుకొని వీటిగుణములతో కూడా నైలసి వొకటిసి వొకటిలోలయము చేసుకుంటూతాను మిగలగా పురుష ప్రకృతులు అనుభావమున వచ్చినట్టేలేక పోతే అప్పుడు అది.

95. ప్ర. తనలో వచ్చేది పొయేది ఏది?

ఉ. నిరాకారము సాకారమై మాయనుంచితాను యేర్పడి సర్వ మునకు కారణుడు గనుక ఈసర్వము తనలోకూడా తానువస్తేవచ్చును, పోతేపోవును. అనగా మాయ,

96. ప్ర. బంధము పట్టేది ముక్తిపదలేది ఎట్లు?

ఉ. తాను మాయాసంసర్గమునుంచి గుణస్థుడై వున్నాడు. సద్గురు కటాక్ష సత్తాచేత అగుణము నిర్గుణమౌను. రెండువుంటే రెండు వున్నవి. రెండుపోతే వున్నదే వున్నది.

97. ప్ర. విచారణకు ఏమి ఫలము?

ఉ. గురుశిష్య పరమాత్మలు ప్రకటిమైయున్న రాజయోగానుభవము చలించక వుపాధి లయమయ్యే పర్యంతరము నిజమై వుండుట.

98. ప్ర. నిత్యముక్తులు యేయేరీతి వున్నారు?

ఉ. సద్గురు నిజభావమును తెలసి పంచబంధములను వదల్చుకొని అవును కాదనేది లేక సమయోచిత ప్రజ్ఞచేతవున్నారు.

99. ప్ర. భ్రాంతికి మూలమేమి?

ఉ. ముందుబ్రహ్మము, ఇందులో తావచ్చిన మాయ. ఇందులో ప్రతిబింబ చైతన్యమై యున్న తాను. ఈరెండును ఏకమై వొక్కటిగా వున్నది. ఇదే మూలము.

100. ప్ర. మూలలేనిది మూలమువున్నది ఎట్లు భ్రమించినది?

ఉ. ఈభ్రాంతి తనసహజమున పుట్టలేదు. విచారించితే తనకు మూలమున్ను లేదు. అయితే ఇందుకు మూలమై యున్నది.

101. ప్ర. ఆత్మవిచారమంటే యేమి?

ఉ. బ్రహ్మమును విచారించుట అనేది అప్రమాణ మయితే మాయయందు కల్పితమైన తానుమాయలో పుట్టబడి వుండుటచేత ఈబంధములను విడచుకొని తననిజము తెలుసుకొనటందుకే విమర్శలు.

102. ప్ర. లేదు లేదంటే లేకపోవడము మాయకు స్వభావమా?

ఉ. లేదుకలదు అనేదిమాయకు స్వభావములు. తానుయీరీతి అయిన మాయనువిచారించుకొని దానిని మిగిలి తాను నిలచితే తనలో మాయలేక వుండుటనిజము, అప్పుడు లేదు,

103. ప్ర. ఉన్న దంటే ఉండడము మాయకు స్వభావమా?

ఉ. ఆత్మ సర్వభావాతీతమై యుండగా స్వభావము యెక్కడ? అందుకు మాయనుంచివచ్చిన తన్ను మాయతో కూడా తన్నున్ను తెలసి వచ్చినట్టు లేకపోవుటకు తగిన గురుసూత్రము దొరికి తే అప్పుడు వున్న దే వున్నది.

104. ప్ర. ఆత్మ నిరాకారమైతే ఈజగ మెట్లున్నది?

ఉ. జగత్కారణమైన మాయ మూలములేకుండా తావచ్చితా విజాతిభావమునపుషురునితో తొమ్మిది విధములై వ్యకికిటికి వ్యకటి తనలోనే పట్టుగలిగి అఖండాకారమై నిలచెడి ఆదరవులేక వున్నది ఆత్మ అయితే ఎప్పటికి ఏకవిధము.

105. ప్ర. ఆత్మ అన్ని దేహముల యందున్న దా? ప్రకృతియేనా?

ఉ. ప్రకృతిని విడచి ఆత్మతనకు తావున్నట్టైతే సర్వమునిజముగా నుండును. అందుచేత విదేహము దేహియందు దేహి దేహమందు ఈరీతిని ప్రకృతి వస్తూపోతూయున్నది.

106. ప్ర. ప్రకృతిలో ప్రకృతి యేరీతు?

ఉ. అసలు స్వతస్సిద్ధమైన ప్రకృతి నిరాకారమై వున్నది గనుక ఆకారములేని దేహిసాకారమైన దేహమందు తనలో తానేవుండి తన్ను తానే ఆడించుకుంటూ మూలములేక వున్నది.

107. ప్ర. లేనిదానిని లేనిది వుండచూచేది ఎట్లా?

ఉ. లేనిదైన మాయవున్నట్టుండి తన్నున్ను ఆధారమైన పురుషునిన్ని తెలసి పురుషునిలో నపుంసక భావమును అనుభవమున వుండ చూచుకుంటే అప్పుడు రెండులేక ఉన్న దే వున్నది.

108. ప్ర. తాలేనప్పుడు తాలేనిదివున్నదని గుర్తుఎట్లా?

ఉ. గుర్తు గుణమున్ను మాయయు అగుటచే గురునిచేత తాలేనిదిగా గుర్తుపడి నిర్వికల్పమయుంటే నిర్గుణమున్ను సహజమున్ను తాను లేని తాను తనకు తావున్నది.